PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం


Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి: 43 సంచిక: 224 | విజయవాడ, మంగళవారం 19 మార్చి 2024 | 6 + 8 పేజీలు వెల: 5.50

Vol No | Vijayawada, Tuesday 19 March 2024 | Rs

గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై డివిజన్ బెంచ్‌కు ఎపిపిఎస్‌సి

2




3

అదానీ లంచాలపై అమెరికా సంస్థ విచారణ..!

• పడిపోయిన షేర్ల విలువ

ఎస్‌బిఐపై మళ్లీ సుప్రీం ఆగ్రహం

• బాండ్ల నంబర్లు వెల్లడికి డెడ్‌లైన్
• 21లోగా ఇవ్వాల్సిందే
• సమాచారాన్ని దాచిపెట్టలేదని అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశం



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని వెల్లడించే విషయంలో నాన్చుడు ధోరణిని అనుసరిస్తున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)పై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము ఆదేశించిన ప్రకారం పూర్తి వివరాలు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం ఈ అశంపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్‌బిఐ అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన ధర్మాసనం బాండ్లపై ఉండే యూనిక్ నంబర్లతో సహా అన్ని వివరాలను 21వ తేదిలోగా ఎన్నికల కమిషన్‌కు అందచేయాలని ఆదేశించింది. 'ఏవో వివరాలు సెలక్టివ్‌గా అందచేస్తే సరిపోదు. మీరు కూడా సెలక్టివ్‌గా ఉండకండి' అని సూచించింది.ఒక దశలో మీరు ఏ రాజకీయ పార్టీ తరపున హాజరుకాలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎస్‌బిఐ తరుపు న్యాయవాది నుద్దేశించి పేర్కొంది. ఏ కంపెనీ ఏ రాజకీయ పార్టీకి ఎంత నిధులు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఇచ్చిందో పూర్తిస్థాయిలో బహిర్గతం చేయాల్సిందేనని, బాండ్ల నెంబర్లతో సహా అన్ని వివరాలనూ ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. బాండ్లపై ఉండే యూనిక్ నెంబర్లను కూడా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని తాము గతంలో ఆదేశించానని గుర్తు చేస్తూ వాటిని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. బాండ్ల నెంబర్లతో సహా అన్ని వివరాలనూ ఈ నెల 21వ తేదీ లోగా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని, అదే విధంగా ఏ సమాచారాన్నీ దాచిపెట్టలేదని పేర్కొంటూ అదే రోజు సాయంత్రం ఐదు గంటల లోగా న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఎస్‌బిఐ నుండి పూర్తి వివరాలు అందిన వెంటనే ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైటులో వాటన్నింటినీ అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. '2019 ఏప్రిల్ 12వ తేదీన మేము మధ్యంతర ఆదేశాలు జారీ చేశాము. ఆ రోజు నుండి జారీ చేసిన బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని మీకు స్పష్టం చేశాం. మధ్యంతర ఆదేశాలు జారీ చేసినప్పటి నుండి ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాలు పొందిన రాజకీయ పార్టీల వివరాలు కూడా ఇసికి అందజేయాలని చెప్పాము. ఏ పార్టీ, ఏ తేదీన బాండ్లను నగదుగా మార్చుకుంది? దాని విలువ ఎంత? అనే సమాచారాన్ని కూడా మీరు అందచేయాల్సిఉంది. ఫిబ్రవరి 15వ తేదీన ఇచ్చిన తీర్పులో సైతం ఇదే విషయాన్ని స్పష్టంగా తెలియజేశాము, మరో మాటలో చెప్పాలంటే ఎస్‌బిఐ తన వద్ద ఉన్న వివరాలన్నింటినీ పూర్తిగా బహిర్గతం చేయాల్సిందే. అందులో సందేహమే లేదు' అని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసిందిఎస్‌బిఐ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ధర్మాసనం ఆదేశాలపై స్పందిస్తూ వివరాలు సమర్పించడానికి బ్యాంకుకు అభ్యంతరాలేమీ లేవని తెలియజేశారు. సాల్వే స్టేట్‌మెంటును న్యాయస్థానం నమోదు చేసుకుంది.



విజయవాడలోని పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

తొలిరోజు టెన్త్ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదోతరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం మొదటి భాష పేపర్ పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు 6,54,553 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే 6,30,633 (96.35 శాతం) మంది హాజరయ్యారని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి దేవానందరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,473 కేంద్రాల్లో ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్ష జరిగిందన్నారు.

పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ విజయవాడలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్, ఫిట్జ్ జెఇఇ ఇంటర్నేషనల్ స్కూల్‌ను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారని తెలిపారు. పటమటలోని జెడ్‌పి హైస్కూల్, గుంటూరు జిల్లా తాడేపల్లిలోని జెడ్‌పి హైస్కూల్‌ను కమిషనర్ సురేష్ కుమార్‌తో పాటు తాను పరిశీలించామని వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1,220 పరీక్ష కేంద్రాలను జిల్లా స్థాయి పరిశీలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు సందర్శించారని తెలిపారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘన!

ప్రధాని మోడీపై ఇసిఐకి టిఎంసి ఎంపి ఫిర్యాదు

చిలకలూరిపేట సభకు ఐఎఎఫ్ హెలికాప్టర్ వినియోగంపై లేఖ



న్యూఢిల్లీ : ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి)ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉల్లంఘించారని, పల్నాడు జిల్లా చిలకలూరిపేట ఎన్నికల సభకు ప్రధాని మోడీ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఎఎఫ్) హెలికాప్టర్‌ను వినియోగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని పేర్కొంటూ భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)కి ఫిర్యాదు అందింది. బిజెపి, తెలుగుదేశం, జనసేన ఆదివారం చిలకలూరిపేటలో నిర్వహించిన ఎన్నికల సభకు ప్రధానమంత్రి హాజరైన సంగతి తెలిసిందే. ఈ సభకు ఐఎఎఫ్ హెలికాప్టర్ ఎసి 96ని మోడీ వినియోగించడం వివాదాస్పదంగా మారింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచారం కోసం ప్రభుత్వ సామాగ్రి, వస్తువులను వినియోగించడంపై నిషేధం ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ఇసిఐ శనివారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతోనే ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుంది. అయినా మోడీ ఐఎఎఫ్ వినియోగించడంపై ఇసిఐకు టిఎంసి ఎంపి సాకేత్ గోఖలే సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రచారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించకూడదని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయని, ఈ కారణంగానే 1975లో ఇందిరాగాంధీని అనర్హులుగా ప్రకటించారని సాకేత్ తన ఫిర్యాదులో గుర్తు చేశారు. ఒకవేళ ఐఎఎఫ్ హెలికాప్టర్‌ను బిజెపి అద్దెకు తీసుకుని ఫీజు చెల్లించినా కూడా.. ఆ పార్టీకి ఐఎఎఫ్ హెలికాప్టర్ ఎందుకు అవసరమో ఇసి ప్రజలందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందని సాకేత్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని ఇసిఐ హెచ్చరించిన విషయాన్ని సాకేత్ గుర్తు చేశారు. 'ఎన్నికల ప్రచారానికి ఐఎఎఫ్ హెలికాప్టర్‌ను ఉపయోగించినందుకు ప్రధాని మోడీపై ఇసి విచారణను ప్రారంభిస్తుందో లేదా ఏదైనా చర్య తీసుకుంటుందో చూద్దాం' అని ఎంపి సాకేత్ గోఖలే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తన ఫిర్యాదును కూడా జతచేశారు. మరొక పోస్ట్‌లో 'ఎన్నికలు జరుగుతున్నప్పుడు ఎన్నికలకు సంబంధించిన విషయాల్లో జోక్యం చేసుకోవడానికి కోర్టులు అనుమతించని కారణంతో నేను సుప్రీంకోర్టును కాకుండా ఇసిఐను ఆశ్రయించాను' అని తెలిపారు. 'ఈ విషయంలో ఇసిఐ ద్వారా మాత్రమే చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని పోస్ట్ చేశారు.

ఎస్‌పిజి రక్షణ కోసం ప్రభుత్వ వాహనాలను వినియోగించడానికి ఇసిఐ అనుమతిస్తుంది కదా.. అనే ప్రశ్నకు ఎంపి సమాధానం ఇస్తూ 'భద్రతా కారణాలతో ప్రభుత్వ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను, కాన్వాయ్ వాహనాలను వినియోగించడానికి మినహాయింపు ఉంది. అంతేకానీ ఐఎఎఫ్ హెలికాప్టర్లను వినియోగించడానికి కాదు' అని తెలిపారు.

పశ్చిమ బెంగాల్ డిజిపి సహా 7 రాష్ట్రాల్లో ఉన్నతాధికారులపై వేటు

• లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇసి ఆదేశాలు



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) పశ్చిమ బెంగాల్ డిజిపిని, ఆరు రాష్ట్రాల హోమ్ కార్యదర్శులను, బిఎంసి కమిషనర్‌ను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలో కమిషనర్లు జ్ఞానేష్‌కుమార్, సుఖ్‌బీర్‌సింగ్ సంధు సమావేశమయ్యారు. అనంతరం గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ హోంశాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఇసిఐ ఉత్తర్వులు జారీ చేసింది. మిజోరం, హిమాచల్‌ప్రదేశ్‌లోని సాధారణ పరిపాలనా విభాగం కార్యదర్శులను కూడా తొలగించింది. పశ్చిమబెంగాల్ డిజిపి రాజీవ్‌కుమార్‌ను తొలగించేందుకు ఎన్నికల సంఘం అవసరమైన చర్యలు తీసుకుందని ఇసి పేర్కొంది. ఈ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే కొత్త డిజిపిగా వివేక్ సహాయ్‌ను బెంగాల్ ప్రభుత్వం నియమించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బృహన్ ముంబాయి మున్సిపల్ (బిఎంసి) కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్‌తో పాటు అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను కూడా తొలగిస్తున్నట్లు ఇసి పేర్కొంది. మూడేళ్లు పూర్తి చేసుకున్న, సొంత జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులను బదిలీ చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఎన్నికల సంఘం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో మహారాష్ట్ర విఫలమైందనే విమర్శలున్నాయి.

తెలంగాణ గవర్నర్ పదవికి తమిళిసై రాజీనామా

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో



తెలంగాణ గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. సోమవారం ఆమె పంపిన రాజీనామా లేఖను రాష్ట్రపతి ఆమోదించారు. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తించారు. ఈ పదవికి కూడా ఆమె రాజీనామా సమర్పించారు. రాజీనామా అనంతరం శంషాబాద్ విమానాశ్రయం నుంచి విమానంలో చెన్నై బయల్దేరి వెళ్తూ మీడియాతో మాట్లాడారు. 'ప్రజాసేవ కోసం తిరిగి వెళ్తున్నా. తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. నేను ఎప్పటికీ మీ సోదరినే' అని అన్నారు. గవర్నర్ పదవి చేపట్టకముందు తమిళనాడు బిజెపి అధ్యక్షురాలిగా తమిళి సై వ్యవహరించారు. ఆమె తమిళనాడులో ఏదో ఒక లోక్‌సభ స్థానం నుంచి ఆ పార్టీ తరుపున బరిలోకి దిగనున్నట్లు సమాచారం.

27 నుండి 'మేమంతా సిద్ధం'

• రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర
• ప్రకటించిన జగన్



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'మేమంతా సిద్ధం' పేరుతో 27వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్రను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఎన్నికల ప్రచారంతో పాష్ట్ర మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్‌లతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయం తెలిపారు. బస్సు యాత్రను జయప్రదం చేసేందుకు కృషి చేయాలని చెప్పారు. బస్సుయాత్ర ద్వారా ఎక్కువ సమయం ప్రజల్లోనే ఉండేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పోలింగ్‌కు సమయం ఎక్కువగా వున్నందున ప్రతి నియోజకవర్గంలో ప్రచారం చేస్తానని, అభ్యర్థులు కూడా ప్రజలతో ఉండేందుకే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మొదటి విడత ప్రచారంలో భాగంగా సిద్ధం సభలను విజయవంతం చేసుకున్నట్లుగానే రెండో విడతగా చేపట్టనున్న బస్సు యాత్రను జయప్రదం చేసుకోవాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన,బిజెపి కూటమిని ఎదుర్కొనేందుకు పకడ్బందిగా ప్రచారాన్ని నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్రంలో 81 అసెంబ్లీ, 18 పార్లమెంట్‌కు అభ్యర్థులను మార్చడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తెలిపారు.

ఇడుపుల పాయ నుండి ప్రారంభం

27వ తేదీల్లో ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించిన అనంతరం బస్సు యాత్ర ప్రారంభమవుతుందనిసిఎం టూర్ షెడ్యూల్ కో ఆర్డినేటర్ తలశిల రఘురాం చెప్పారు. మీడియాతో మాట్లాడిన ఆయన శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు ఈ యాత్ర సాగుతుందని తెలిపారుబహిరంగ సభలు అయ్యాక ఆ పార్లమెంట్ పరిధిలోని అభ్యర్థులతో పాటు ముఖ్యనాయకులతో జగన్ చర్చిస్తారని, రాత్రికి అక్కడే బస చేస్తారని చెప్పారు.ఉదయం పూట ప్రజలతో ముఖాముఖి, మద్యాహ్నం బహిరంగ సభ వుంటుందని తెలిపారు.

రష్యా అధ్యక్షుడిగా మళ్లీ పుతిన్



మాస్కో : రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఎన్నికయ్యారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరిగిన రష్యా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను ఆ దేశ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ (సిఇసి) సోమవారం అధికారికంగా ప్రకటించింది. పోలైన ఓట్లలో పుతిన్‌కు 87.28 శాతం ఓట్లు, కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలవ్ ఖరితోనోవ్‌కు 4.31 శాతం, న్యూ పీపుల్ పార్టీ అభ్యర్థి వ్లాదిస్లావ్ డెవన్‌కోవ్‌కు 3.85 శాతం, లిబరల్ డెమొక్రాట్స్ అభ్యర్థి లెనిడ్ స్లుత్‌స్కీకు 3.20 శాతం ఓట్లు వచ్చాయి. 2000 నుంచి 2008 వరకూ అధ్యక్షుడిగానూ, 2008 నుంచి 2012 వరకూ ప్రధానిగానూ, మళ్లీ 2012 నుంచి ఇప్పటివరకూ అధ్యక్షుడిగానూ పుతిన్ బాధ్యత లు నిర్వహించారు. తాజా ఎన్నికతో 2030 వరకూ అధ్యక్షుడిగా కొనసాగుతారు. ఈ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 74 శాతం ఓటింగ్ నమోదయింది. పుతిన్ ఎన్నికకావడం పట్ల భారత ప్రధాని నరేంద్రమోడీ, చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షులు ఇబ్రహీం రైసీ, ఉత్తర కొరియా అధ్యక్షులు కిమ్ జోంగ్‌ఉన్ తదితరులు అభినందనలు తెలిపారు.

National Overseas Scholarship Scheme (NOS)

విదేశీ స్కాలర్‌షిప్‌లలోనూ కోత

• ఎస్‌టి విద్యార్థులకు ప్రాణసంకటంగా మోడీ సర్కారు సవరణలు

మనవడికి రూ.240 కోట్ల షేర్ల గిఫ్ట్

• ఇన్ఫోసిస్ నారాయణమూర్తి నిర్ణయం

ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల మృతి

తొలిసారి 15 లక్షల మంది!

• ఎన్నికలలో కీలకం కానున్న యువ ఓటర్లు
• వికలాంగులు, వృద్ధుల ఓట్లూ ముఖ్యమే



ప్రజాశక్తి- అమరావతిబ్యూరో

సాధారణ ఎన్నికల్లోయువత ఓట్లు కీలకం కానున్నాయి. అధికారిక సమాచారం ప్రకారం రాష్ట్రంలో 15 లక్షల మందికి పైగా యువత తొలిసారి తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ఎన్నికల కమిషన్ అందచేసిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 18 -19 సంవత్సరాల వయసు ఉన్న ఓటర్ల సంఖ్య 9,01,863. వీరంతా గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఓటు నమోదు చేసుకున్నారు. ఏప్రిల్ 15 వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉండటంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. 2019 ఎన్నికల తర్వాత 2020, 2021, 2022 లో ఓటర్లుగా నమోదైన కొత్త ఓటర్ల సంఖ్య మరో 5 లక్షల పైన ఉంది.. ప్రస్తుతం రాష్ట్రంలో 4,09,37,352 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో యువ ఓటర్ల శాతం అంటే కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోబోతున్న వారి శాతం దాదాపు అయిదు శాతం (4.88). ఇక వీరితో పాటు శారీరక వైకల్యం ఉన్న ఓటర్లు 5,17,140. అలాగే 85 సంవత్సరాల వయసు పైబడి ఉన్న వారు మరో 2,12,237 మంది ఓటర్లుగా ఉన్నారు. ఎన్నికలలో వీరి ఓట్లు కూడా కీలకం కానున్నాయి.

ఉద్యోగ, ఉపాధితోనే యువ ఓట్లు

యువత ఓట్లు పెద్ద సంఖ్యలో ఉండటంతో ఈ ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధి అంశాలు కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని భావిస్తున్నారు. . ఏ రాజకీయ పార్టీ అయితే ఈ రెండింటిపై వారికి భరోసా ఇవ్వగలదే వారి వైపు యువత మొగ్గు చూపే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో ఈ యువ ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు వైసిపి తో పాటు టిడిపి,జనసేన,బిజెపి కూటమి దృష్టి సారించనుంది. వికలాంగులు, వృద్ధులు కూడా ఓటర్లలో కీలకంగా ఉన్నారు. వీరిలో అత్యధికులు ప్రభుత్వంపైనే ఆధారపడాల్సిన స్థితి. దీంతో వీరికోసం ప్రకటించే పథకాలకు ప్రాధాన్యత లభించనుంది.

బిఎల్‌ఒకు షోకాజ్ నోటీస్

ప్రజాశక్తి- మాచర్ల (పల్నాడు జిల్లా)

ఎన్నికల నిబంధనలు ఉల్లఘించినట్లు అందిన ఫిర్యాదు మేరకు పల్నాడు జిల్లా మాచర్ల అసెంబ్లీ పరిధిలోని కారంపూడి మండలం ఒప్పిచర్ల-1 విఆర్ఓ, బూత్ లెవల్ అధికారి (బిఎల్ఒ) వి.కోటేశ్వరరావుకు అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ మేరకు మాచర్ల ఆర్ఓ, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం అనంతరం జెసి మాట్లాడుతూ కోటేశ్వరరావు తన వాట్సప్ స్టేటస్‌లో ఒక రాజకీయ పార్టీకి చెందిన పోస్టు పెట్టినట్లు తమకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. దీంతో, షోకాజ్ నోటీసు జారీ చేశామని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు విచారణలో తేలితే కోటేశ్వరరావుపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డిజిపి, ఇంటెలిజెన్స్ ఎడిజిపిలను తొలగించండి

• సిఇఒకు టిడిపి, జనసేన, బిజెపి ఫిర్యాదు

2

రాష్ట్రానికి భారీ వర్ష సూచన

• అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జార్ఖండ్ రాష్ట్రం నుండి కోస్తాంధ్ర వరకు కొనసాగుతన్న ద్రోణి ప్రభావంతో రానున్న రెండు మూడు రోజుల్లో రాష్ట్రంలో పిడుగులతో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భారత వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం ఆధారంగా రాష్ట్ర విపత్తుల నిర్వహణా సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఈ వాతావరణ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు. కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఈ ద్రోణి ప్రభావంతో పిడుగులతో కూడి భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని తెలిపారు. అలాగే పార్వతీ పురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, పశ్చిమ గోదావరి, ఎన్‌టిఆర్, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోనూ పిడుగులతో పాటు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. నంద్యాల, అన్నమయ్య, కడప, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం వుందని పేర్కొన్నారు. అదే సమయంలో అనంతపురం, కర్నూలు, సత్యసాయి జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా వుండే అవకాశం వుందని తెలిపారు. పెద్దఎత్తున పిడుగులు, భారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా వుండాలని కోరారు. అలాగే వర్షాలు కురిసేటపుడు చెట్లు, టవర్‌ల కింద వుండొద్దని తెలిపారు. అలాగే పొలాలు, మైదానాలతో పాటు బహిరంగ ప్రదేశాల్లోనూ ఉండొద్దని సూచించారు. పొలాల్లో వుండే రైతులు, గొర్రెల కాపరులు అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు.



గ్రూప్-1 మెయిన్స్ రద్దుపై డివిజన్ బెంచ్‌కు ఎపిపిఎస్‌సి

ప్రజాశక్తి-అమరావతి

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ సింగిల్ జడ్జి వెలువరించని తీర్పును రద్దు చేయాలని కోరుతూ ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) హైకోర్టు డివిజన్ బెంచ్ వద్ద అప్పీల్ పిటిషన్ దాఖలు చేసింది. మెయిన్స్ పరీక్షను తిరిగి నిర్వహించాలన్న తీర్పును సవాల్ చేసింది. అప్పీల్ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఎపిపిఎస్‌సి తరపున సీనియర్ అడ్వకేట్ ఎస్ఎస్ ప్రసాద్ సోమవారం డివిజన్ బెంచ్‌ను కోరారు. పిటిషన్‌పై మంగళవారం విచారణ జరుపుతామని న్యాయమూర్తులు జస్టిస్ గుహనాథన్ నరేందర్, జస్టిస్ న్యాపతి విజయ్‌తో కూడిన డివిజన్ బెంచ్ ప్రకటించింది. గ్రూప్-1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనం విషయంలో అక్రమాలు జరిగాయని, అందువల్ల మెయిన్స్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ పలువురు అభ్యర్థుల పిటిషన్లను సింగిల్ జడ్జి అనుమతించారు. తిరిగి పరీక్షను నిర్వహించి మొత్తం ప్రక్రియను ఆరు నెలల్లో పూర్తి చేయాలని సర్వీస్ కమిషన్‌ను ఆదేశించారు. ఇప్పటికే మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు ఉద్యోగాలు చేస్తున్నారని, ఆ తీర్పు వల్ల వారంతా తీవ్రంగా నష్టపోతారని ఎపిపిఎస్‌సి కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్లో పేర్కొన్నారు.

జనసేనకు రూ.21 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి, టిడిపి కూటమి భాగస్వామి, జనసేన ఎలక్టోరల్ బాండ్లను స్వీకరించింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాలు అందుకున్న గుర్తింపు లేని పార్టీగా జనసేన నిలిచింది. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం గుర్తింపు లేని పార్టీలు 2019- 2021 మధ్య ఎలక్టోరల్ బాండ్ ద్వారా ఎటువంటి విరాళాలను స్వీకరించలేదు. జనసేన మాత్రమే 2022లో రూ.2 కోట్లు, 2023లో మరో రూ.2 కోట్లు, 2024లో రూ.17 కోట్లు మొత్తం రూ.21 కోట్లు అందుకుంది. గుర్తింపు లేని పార్టీలు అంటే కొత్తవి లేదా మునుపటి ఎన్నికల్లో తగినన్ని ఓట్లను సంపాదించని రాజకీయ పార్టీలు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

నేటి నుంచి ఇంటర్ మూల్యాంకనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల మూల్యాంకనం మంగళవారం నుంచి ప్రారంభం కానుందని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 జిల్లా కేంద్రాల్లో ఏప్రిల్ 4 వరకు ఈ ప్రక్రియ జరగనుందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 23 వేల మంది అధ్యాపకులు మూల్యాంకన ప్రక్రియలో పాల్గొంటారని తెలిపారు. దాదాపు 60 లక్షల జవాబు పత్రాలు మూల్యాంకనం చేయనున్నారని పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో ఒక్కో అధ్యాపకుడు రోజుకు 30 పత్రాలను మూల్యాంకనం చేస్తారని వివరించారు. ఫిబ్రవరి 29 నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు 10,52,221 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 5,17,617 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,34,604 మంది ఉన్నారు.

మనోహర్‌తో వంగవీటి రాధా భేటీ

ప్రజాశక్తి-తెనాలి (గుంటూరు జిల్లా)

జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ సోమవారం రాత్రి కలిశారు. గుంటూరు జిల్లా తెనాలిలోని జనసేన పార్టీ కార్యాలయంలో దాదాపు అర్ధగంటకు పైగా మనోహర్‌తో ఏకాంతంగా మాట్లాడినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున తొలిసారిగా విజయవాడ తూర్పునియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రాధాకృష్ణ గెలుపొందారు. 2009లో ప్రజారాజ్యం నుంచి, 2014లో వైసిపి నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. కాలక్రమంలో వైసిపికి దూరమైన ఆయన టిడిపిలో చేరారు. తాజాగా టిడిపి, జనసేన, బిజెపి పొత్తుతో ఎన్నికలకు వెళుతున్న వేళ ఆయన మనోహర్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

పన్ను చెల్లించకపోతే

కుళాయి కనెక్షన్ కట్

- నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశం



మాట్లాడుతున్న కమిషనర్ వికాస్ మరమ్మత్

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగర వ్యాప్తంగా కుళాయి పన్నులు ఇప్పటి వరకూ చెల్లించని మొండి బకాయిదారులను గుర్తించి వెంటనే వారి మంచి నీటి సరఫరా కనెక్షన్లు తొలగించాలని సచివాలయ కార్యదర్శులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. నెల్లూరులోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులు, ఎమెనిటీస్ కార్యదర్శులతో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా నిరంతరం మంచినీటి సరఫరా నిర్వహణ నిమిత్తం పన్నులను బాధ్యతగా చెల్లించి సహకరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఖాళీ స్థలం పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు, 2023-24 రెండో అర్ధ సంవత్సరం వరకు పన్నులపై విధించిన అపరాధ రుసుము మొత్తం చెల్లింపుల్లో వడ్డీ మాఫీ చేస్తున్నట్లు తెలి పారు. పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరానికి ఈ నెల 31వ తేదీలోపు ఏక మొత్తంలో చెల్లిస్తేనే వడ్డీ మినహాయింపు ఉంటుందని చెప్పారు. పన్నులను నగర పాలక సంస్థ కార్యాలయంతోపాటు, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్లలో చెల్లించ వచ్చని చెప్పారు. పన్నులను ఆన్‌లైన్ ద్వారా కూడా చెల్లించ వచ్చని తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్ఇ సంపత్ కుమార్, పాల్గొన్నారు.

నాడు కుసంస్కారి.. నేడు మేటైన నేత

ప్రధాని మోడీపై చంద్రబాబు తీరు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రంలో బిజెపితో పొత్తుపెట్టుకున్న తరువాత టిడిపి అధినేత చంద్రబాబు వైఖరిలో పూర్తి మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు ఉగ్రవాది, భార్యను చూసుకోలేనివాడని ఎత్తిపోసిన నోటితోనే ప్రధాని మోడీ అంటే సంస్కర్త అంటూ చంద్రబాబు మాట మార్చారు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పానని చెప్పుకుంటూనే కనీస గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ప్రజాగళం సభలో పొగడ్తల వర్షం కురిపించారు. 2018లో ఎన్‌డిఎ నుంచి బయటకు వచ్చిన తరువాత చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగానూ, బహిరంగ ప్రదేశాల్లోనూ మోడీకి వ్యతిరేకంగా అనేక ప్రకటనలు చేశారు.



అప్పుడలా..

'కనీసం దండం పెడితే నమస్కారం కూడా చేయని సంస్కారం ఈ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. అది ఈయన అహంకారం. భార్యనే చూసుకోలేనివాడు దేశాన్ని ఏం చూసుకుంటాడు. కుటుంబాన్నే చూసుకోలేనివాడు దేశాన్ని ఏం చూసుకుంటాడు. ప్రధాన మంత్రి నేనేదో వాచ్‌మెన్ అంటాడు.. ఈయనేదో వాచ్‌మెన్ కాదు దగా కోరుగా తయారయ్యాడు. నరేంద్ర మోడీ కరుడగట్టిన ఉగ్రవాది. మంచివాడు కాదు. నరేంద్ర మోడీ ఈ దేశంలో ఉండటానికి అర్హత లేదు. మనకు అన్యాయం చేసిన వ్యక్తి ఈ నరేంద్ర మోడీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి లేదు. మనతో పొత్తుపెట్టుకున్నాకే గెలిచారు. వాళ్లతో పొత్తుపెట్టుకోకపోతే మరో 5 సీట్లు ఎక్కువ వచ్చేవి మనకు.



ఇప్పుడిలా..

మోడీ అంటే సంక్షేమం.. మోడీ అంటే అభివృద్ధి.. మోడీ అంటే సంస్కరణం.. మోడీ అంటే భవిష్యత్తు.. మోడీ అంటే ఆత్మగౌరవం.. ఆత్మవిశ్వాసం. ప్రపంచం మెచ్చిన మేటైన నాయకుడు నరేంద్ర మోడీ గారు.

ప్రజాగళంపేరుతో మరో మోసం: సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజాగళం పేరుతో టిడిపి, జనసేన, బిజెపి లు రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేస్తున్నాయని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామృష్ణారెడ్డి అన్నారు. పదేళ్ల క్రితం తిరుపతిలో ఇదే మాదిరి మూడు పార్టీలు ప్రజలకు వాగ్దానాలు ఇచ్చి, అమలు చేయలేదని గుర్తుచేశారు. తిరుపతి సభలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సంజాయిషీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ వైఫల్యాలపై ప్రజలకు వివరణ ఇవ్వకుండా కేవలం ఈ బహిరంగ సభను సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేసేందుకే నిర్వహించారని అన్నారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన సిద్ధం సభలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు ఎంత క్రమశిక్షణతో నిర్వహించారో ప్రజలకు తెలుసని చెప్పారు. సభను సజావుగా నిర్వహించుకోలేని చేతగానితనాన్ని దాచిపెట్టుకునిప్రభుత్వంపై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటిదాకా మోడితో వేదికను పంచుకున్న అన్ని సభలలో ప్రత్యేక హోదాను గుర్తు చేశారని తెలిపారు. ప్రజాగళం సభలో మోడీ దృష్టికి వెళ్లేలా పవన్‌కల్యాణ్‌గాని, చంద్రబాబు నాయుడు గాని ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. వీళ్లు ఎన్ని చెప్పినా రాష్ట్రంలో 99శాతం మేనిఫెస్టోను అమలు చేసినందుకు 87శాతం లబ్ది పొందిన ప్రజలు మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గద్దెను ఎక్కించేందుకు సిద్ధంగా వున్నారని అన్నారు.

విదేశీ స్కాలర్‌షిప్‌లలోనూ కోత

- ఎస్‌టి విద్యార్థులకు ప్రాణసంకటంగా మోడీ సర్కారు సవరణలు



న్యూఢిల్లీ : విదేశాల్లో చదువుతున్న ఆదివాసీ విద్యార్థులను ప్రోత్సహించాల్సిన మోడీ సర్కారు అందుకు భిన్నంగా వారికిస్తున్న ప్రోత్సాహకాలను భారీగా కుదించింది. బిజెపి పాలనలో తీసుకొచ్చిన నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఒసి) సవరించిన నిబంధనలతో ఎస్‌టి విద్యార్థులకు మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ప్రపంచంలో టాప్-1000లో ఉన్న అగ్రశ్రేణి విదేశీ విద్యాలయాల్లో ఎస్‌టి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వారికి పూర్తి నిధులను అందించే లక్ష్యంతో నిబంధనలు సవరించినట్లు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ గొప్పగా చెబుతోంది. వాస్తవం అందుకు పూర్తి భిన్నంగా ఉంది.

నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఒసి) 1954 నుంచి అమల్లో ఉంది. ఆ పథకం నిబంధనలను 2022లో బిజెపి ప్రభుత్వం సవరించడంతో అమలులో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా సవరించిన ఎన్‌ఒసి నిబంధనలు 4.4 సెక్షన్ ఎ 'మెరిట్ జాబితా తయారీ' ప్రకారం.. 'టాప్-1000 విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికే ప్రవేశం పొందిన, అధ్యయనం చేస్తున్న ఎస్‌టి విద్యార్థులకు' తొలి ప్రాధాన్యత ఇస్తారు. ఇందులో తప్పేమీ ఉందనుకుంటున్నారా.. బిజెపి ప్రభుత్వ అసలు తిరకాసు ఇక్కడే ఉంది. ఒకవేళ ఈ పథకానికి సదరు విద్యార్థి ఎంపికైతే, ఎంపికైనట్లు లేఖ ఇచ్చిన తేదీ నుంచి మాత్రమే స్కాలర్‌షిప్ ఇస్తారు. పైగా విద్యార్థులు విశ్వవిద్యాలయాలకు అప్పటికే చెల్లించిన ఫీజులు, బీమా మొదలైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేయరు. దీంతో విద్యార్థులకు చాలా నష్టం కలుగుతోంది. ఇంగ్లండ్ వంటి దేశాల్లో కోర్సుల్లో చేరడానికి ముందే విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో అప్పటికే ఫీజులు చెల్లించిన విద్యార్థులు పథకానికి ఎంపికైనా ఫీజులు రీయంబర్స్‌మెంట్ కాక వారు ఇబ్బందులు పడుతున్నారు.

సవరించిన మరో నిబంధన ప్రకారం గిరిజన మంత్రిత్వ శాఖ మాత్రమే ప్రతి విద్యాసంవత్సరంలో 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి, వారికి పూర్తి సాల్కర్‌షిప్ ఇవ్వాలి. ఈ మంత్రిత్వ శాఖ వద్ద 20 మంది విద్యార్థులకు కావాల్సిన నిధులు ఉండవు. కాబట్టి 20 మంది కంటే తక్కువ విద్యార్థులను మాత్రమే పథకానికి ఎంపిక చేస్తోంది. ఉదాహరణకు 2023-24లో మంత్రిత్వ శాఖ 17 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేసింది. పైగా ఇందులో 15 మంది అప్పటికే వివిధ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొంది ఉన్నారు. వారు అప్పటికే ట్యూషన్, ఇతర ఫీజులు చెల్లించివున్నారు. మరోవైపు ఎన్‌ఓసికి ఎంపికైన సోషల్‌సైన్స్ విద్యార్థులు భారత్‌కు సంబంధించిన అంశాలపై పరిశోధనలు చేయకుండా కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వశాఖ నియంత్రణ విధించింది. అదేవిధంగా గిరిజన మంత్రిత్వ శాఖ కూడా ఈ పథకానికి ఎంపికచేసే సోషల్‌సైన్స్ విద్యార్థుల సంఖ్యను ఐదు నుంచి రెండుకు తగ్గించింది. ఇలాంటి చర్యలు కుల అణచివేత, ఆదివాసీలను ప్రభుత్వం అణచివేయడం వంటి క్లిష్టమైన సామాజిక సమస్యల చుట్టూ విద్యార్థుల చర్చలు జరగకుండా చేసే విధానంలో భాగంగా తీసుకున్నవే.

ఈ ఏడాది జనవరిలో కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ 2021-22 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎఐఎస్‌హెచ్‌ఇ) నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం ఉన్నత విద్యను అభ్యసించే ఎస్‌టి విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2014-15తో పోలిస్తే 2021-22లో ఉన్నతవిద్యలో ఎస్‌టి విద్యార్థుల సంఖ్య 65.2 శాతం పెరిగింది. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఎస్‌టి విద్యార్థుల సంఖ్య పెరుగుతోందంటే దాని అర్థం ఉన్నత విద్యావకాశాలను, విదేశీ విద్యావకాశాలను కోరుకునే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందనే. ఇలాంటి నేపథ్యంలో ఎన్‌ఒసి పథకానికి నిధులు కేటాయింపులు పెంచాలి. పథకానికి ఎంపిక చేసే విద్యార్థుల సంఖ్యను కూడా పెంచాలి. బిజెపి ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా పథకం నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చి, విద్యార్థుల సంఖ్యను కుదిస్తోంది. మోడీ సర్కారు తీసుకుంటున్న చర్యలు కులతత్వం, జాత్యహంకారానికి, ఆదివాసీల పట్ల ఉన్న వివక్షకు నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు.

జగన్‌వి కుల, మత రాజకీయాలు

- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కోడికత్తి డ్రామా నుంచి బాబాయి హత్య వరకూ అన్ని అస్త్రాలూ ఉపయోగించిన జగన్ ఇప్పుడు కుల, మత రాజకీయాలు చేస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూక్ షిబ్లీతో పాటు పలువురు ముస్లిం సంఘాల నేతలు చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో సోమవారం కలిశారు. జనసేనతో పొత్తు సమయంలో కుల రాజకీయం చేసి బోల్తాపడ్డ జగన్ అండ్ టీం ఇప్పుడు తాము బిజెపితో పొత్తు అనంతరం మత రాజకీయానికి తెరతీసిందని చంద్రబాబు ఆరోపించారు. టిడిపి, బిజెపి పొత్తుతో ముస్లిం మైనార్టీలకు నష్టం అంటూ వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ముస్లిం సంఘాల నేతలు కూడా వైసిపి మత రాజకీయాలను ఎండగట్టాలని అన్నారు. ముస్లిములపై జగన్‌కు నిజంగా ప్రేముంటే రంజాన్ మాసంలో రంజాన్ తోఫా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దుల్హన్ పథకం, దుకాన్ మాకాన్ సహా పది సంక్షేమ పథకాలను రద్దు చేశారని విమర్శించారు. తమ హయాంలో కడపలో 90 శాతం పూర్తిచేసిన హజ్ హౌస్‌ను కూడా పూర్తిచేయలేకపోయిన జగన్‌కు మైనార్టీల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ముస్లిముల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల్లో రాజీ ఉండదని అన్నారు. సమావేశం అనంతరం ఫారూక్ షిబ్లీ మాట్లాడుతూ.. త్వరలో ముస్లిం డిక్లరేషన్ ఏర్పాటుచేసి పూర్తి భరోసా కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వెబ్‌సైట్లలో జగన్ బొమ్మ తొలగించండి

- సిఇఒకు అచ్చెన్నాయుడు ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వివిధ ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రుల ఫొటోలు తొలగించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు సోమవారం లేఖ రాశారు. ఈ నెల 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ వెబ్‌పేజీల్లో రాజ కీయ పార్టీల నాయకుల ఫొటోలు ఉండకూడదని చెప్పారు. కానీ ఇప్పటికీ 23శాఖల్లో సిఎం, మం త్రుల ఫొటోలు ఉన్నాయని, వీటిని వెంటనే తొల గించేలా అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు.

కాగా, ప్రజాగళం బహిరంగ సభ విజయంతో ఒకవైపు, మరొకవైపు కూటమి బిసి డిక్లరేషన్‌పై ప్రజల్లో వస్తున్న స్పందనతో వైసిపి అధినేత జగన్ వెన్నులో వణుకు మొదలైందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా కొంతమంది అధికారులు జగన్ అడుగులకు మడుగులొత్తుతున్నారని విమర్శించారు.

ప్రధాని హాజరైన సభ భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధి కారులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చిన రూ.2,500 కోట్ల నిర్వాసితుల నిధులను వైఎస్ జగన్ దారిమళ్లించారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఎపిపిఎస్‌సి ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ రాజీనామా చేయాలని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ డిమాండ్ చేశారు. నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంపై పాటలను టిడిపి నేతలు ఆవిష్కరించారు.

వినతిపత్రాల స్వీకరణకు నేడే ఆఖరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్యారోగ్యశాఖ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ వేతనాలకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా ఈ నెల 19న ఆయా జిల్లాల వైద్యారోగ్య శాఖాధికారులకు వినతిపత్రాలు అందజేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్ సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పత్రాల అందజేతకు ఇదే చివరి అవకాశమని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖాధికారులు ఈ వినతులన్నింటినీ సమీకరించి, గొల్లపూడిలోని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టరుకు నివేదించాలని ఆదేశించారు. దీనిని ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



దీక్షలో కూర్చున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులు

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ పోరాటంలో ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు యు రామస్వామి పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ కూర్మన్నపాలెంలో పోరాట కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు సోమవారంనాటికి 1131వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ఇన్‌స్ట్రుమెంటేషన్, క్యూఎటిడి, ఆర్ అండ్ డి, టెలికం, ఇటిఎల్, డిఎన్‌డబ్ల్యు విభాగాల కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి రామస్వామి మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వ కుట్రలను అడ్డుకొని తీరుతామన్నారు. ఉత్తరాంధ్రలో ఉన్న ఒకే ఒక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్‌ప్లాంట్ మాత్రమేనని, దీని చుట్టూ ఉన్న విలువైన భూముల కోసం అనేక ప్రయివేటు సంస్థలు పోటీ పడుతున్నాయని తెలిపారు. ప్రజాధనంతో నిర్మించుకొని విలువ పెంచుకున్న భూములను ప్రజలే కాపాడుకోవాలని కోరారు.

డాక్టర్ త్రిపుర సుందరి ఇకలేరు

- సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం
- రేపు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



సిపిఎం అగ్రనేత మాకినేని బసవపున్నయ్య కోడలు, ప్రజావైద్యులు డాక్టర్ త్రిపుర సుందరి సోమవారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. కొద్దికాలంగా పార్కిన్సన్స్‌తో బాధపడుతున్నారు. రెండు రోజుల క్రితం మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. పరిస్థితి విషమించి సోమవారం తుదిశ్వాస విడిచారు. త్రిపుర సుందరి మాకినేని బసవపున్నయ్య కుమారుడు డాక్టర్ జస్వంత్ మోహన్ భార్య. వారికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వసంత్, చిన్న కుమారుడు శిశిర్. వసంత్ ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నాడు. శిశిర్ హైదరాబాద్‌లోనే తల్లికి సేవలందించారు. అలాగే త్రిపుర సుందరి సోదరులు డాక్టర్ కళాధర్ గుంటూరులో ప్రముఖ వైద్యులు. త్రిపుర సుందరిది రేపల్లె తాలూకా పెదపులివర్రు. గుంటూరు మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించారు. గైనిక్‌లో స్పెషలైజేషన్ చేశారు. నెల్లూరు ప్రజావైద్యశాలలో నాలుగేళ్లు పనిచేశారు. జస్వంత్‌తో వివాహం అనం తరం డాక్టర్ వెంకటరత్నం భార్య విజయకుమారితో కలిసి గుంటూరులో ప్రజా వైద్యశాలను ప్రారంభించారు. అనంతరం జస్వంత్ చైనావెళ్లి ఆక్యుపంక్చర్‌లో శిక్షణ పొందారు. తిరిగి వచ్చిన తరువాత 1982లో విజయవాడలో ప్రాక్టీసు ప్రారంభిం చారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో అంత్యక్రియలు జరగనున్నాయి.

శ్రీనివాసరావు, రమాదేవి సంతాపం

మాకినేని త్రిపుర సుందరి మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, పూర్వ కార్యదర్శి పి మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. వైద్యురాలిగా ప్రజాసేవ చేయడమే కాకుండా కమ్యూనిస్టు అభిమానిగా జీవిత చరమాంకం వరకూ ఉన్నారని తెలిపారు. సహృదయం, సేవాదృక్పథం ఆమె వ్యక్తిత్వానికి వన్నె తెచ్చాయని పేర్కొన్నారు. పుట్టినింట, మెట్టినింట కమ్యూనిస్టు రాజకీయ ప్రభావం ఉండేదని, నిరంతరం రాజకీయాలను పరిశీలించేవారని తెలిపారు. బసవపున్నయ్య భార్య జగదాంబ చివరివరకూ ఆమె వద్దే ఉన్నారని పేర్కొన్నారు.

డిఎస్‌సిని వాయిదా వేయాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



సాధారణ ఎన్నికల దృష్ట్యా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎంపిక (డిఎస్‌సి) పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక లేఖ రాశారు. ఈ పరీక్షను మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు ఆన్‌లైన్‌లో జరపాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించిందన్నారు. అయితే మార్చి, ఏప్రిల్ మధ్య రాష్ట్రంలో జరిగే ఎన్నికల ప్రచారం వల్ల డిఎస్‌సి అభ్యర్థులు అసౌకర్యానికి గురవుతారని, ప్రిపరేషన్‌పై దృష్టి సారించే అవకాశం తక్కువగా ఉంటుందని అన్నారు. ఇప్పటికే సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు (ఎస్‌జిటిలుగా పనిచేసేవారు స్కూల్ అసిస్టెంట్) కూడా చాలా మంది డిఎస్‌సి పరీక్ష రాస్తున్నారని, వారిలో చాలా మంది పదోతరగతి స్పాట్ వాల్యూయేషన్, ఎన్నికల విధులకు హాజరుకావాల్సి ఉంటుందన్నారు. దీంతో వారికీ ప్రిపరేషన్‌కు అవకాశం ఉండదన్నారు. ఇటీవలే టెట్ జరిగిందని, వెంటనే డిఎస్‌సి పెట్టడం వల్ల ప్రిపరేషన్‌కు సమయం లేదన్నారు.

పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టాలి

హైకోర్టులో కెఎ పాల్ పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో మే 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు జరిగేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ.. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ పాల్ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. పాల్ సమర్పించిన వినతిపత్రాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన ఉత్తర్వులు జారీ చేయాలని ఇసికి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ గుహనాథన్ నరేందర్, జస్టిస్ న్యాపతి విజయ్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. పాల్ స్వయంగా వాదనలు వినిపించారు. రాష్ట్రంలో ఎన్నికలకు ఓట్ల లెక్కింపునకు మధ్య 21 రోజులు గడువు ఉందని, ఇంత గడువుంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగే అవకాశం ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించిన హైకోర్టు.. పిల్‌పై విచారణ పరిష్కారం అయినట్లుగా ప్రకటించింది.

డిజిపి, ఇంటెలిజెన్స్ ఎడిజిపిలను తొలగించండి

- సిఇఒకు టిడిపి, జనసేన, బిజెపి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి, జనసే, బిజెపి కూటమి బొప్పూడిలో నిర్వహించిన ప్రజాగళం సభను భగ్నం చేయటానికి రాష్ట్ర పోలీస్, ఇంటెలిజెన్స్‌శాఖలు శాయశక్తులా ప్రయత్నించాయని, స్వయాన దేశ ప్రధాని పాల్గొన్న సభలోనూ భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించటానికి ఆయా శాఖల నిర్లక్ష్య వైఖరే కారణమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనాకు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎపి బిజెపి మీడియా ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం, జనసేన పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ఫిర్యాదు చేశారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సిఇఒను కలిసిన ఎన్‌డిఎ సభ్యులు ఆదివారం ప్రజాగళం సభలో జరిగిన మైకు ఇబ్బందులు, విద్యుత్ పోవటం, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించకపోవటం, తదితర అంశాలపై ఫిర్యాదు చేశారు. వైఫల్యాలకు కారకులైన డిజిపి కె రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఎడిజిపి పి సీతారామాంజనేయులు, గుంటూరు ఐజి పాలరాజు, పల్నాడు ఎస్‌పి శివశంకర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

వేలంపాటల్లో ఘర్షణ

- కత్తులతో దాడి - యువకుడు మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి (నంద్యాల)

వేలంపాటలో ఘర్షణ చోటు చేసుకొని కత్తి పోటుకు గురై యువకుడు మృతి చెందిన ఘటన నంద్యాల జిల్లా చాగలమరి పట్టణ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చాగలమర్రిలోని 3వ సచివాలయంలో ఇఒ నాగమణి ఆధ్వర్యంలో బస్టాండు, దినసరి సంత మార్కెట్, కబేళా తదితర వాటికి బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ముల్లా జహంగీర్, ముల్లా నాయబ్ రసూల్, ముల్లా ఆలంశగారి రసూల్, ముల్లా అబ్దుల్ ఖాదర్‌లు రూ. 80 వేలు డిపాజిట్లు కట్టి వేలంపాటలో పాల్గొన్నారు. డిపాజిట్లు కట్టిన వాళ్లు మాత్రమే వేలంపాట వద్ద ఉండాలనే విషయంలో రసూల్, ఖాదర్ మధ్య వాగ్వివాదం మొదలైంది. దీంతో అధికారులు వేలంపాటలను వాయిదా వేశారు. అక్కడ నుంచి వస్తూ ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో రసూల్, ఖాదర్ మళ్లీ ఘర్షణ పడ్డారు. ఖాదర్ కుమారుడు దస్తగిరి కత్తితో రసూల్ కుమారుడు ఇమాం (30) గొంతుపై పొడిచి దాడి చేశాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రమణయ్య ఘటనా స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన ఇమామ్‌ను పోలీసు వాహనంలో స్థానిక కేరళ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిపారు. ఆళ్లగడ్డ డిఎస్‌పి షర్ఫుద్దీన్, రూరల్ సిఐ హనుమంత నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. ఇమామ్ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి తెలిపారు.

'రాజకీయ' సామగ్రితో పరీక్షకు రావద్దు

- పలమనేరు ఘటనతో అధికారుల ఆదేశాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజకీయ నాయకుల ఫొటోలు ఉన్న ప్యాడ్లతో విద్యార్థులు పరీక్షకు రావద్దని విద్యాశాఖాధికారులు పదో తరగతి విద్యార్థులకు సూచించారు. సోమవారం నాడు చిత్తూరు జిల్లా వికోట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి కొందరు విద్యార్థులు పలమనేరులో వైసిపి ఎమ్మెల్యే వెంకట్‌గౌడ్ చిత్రాలున్న ప్యాడ్లతో పరీక్ష రాసేందుకు రావడం గందరగోళానికి దారితీసింది.

ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో రాజకీయ నేతల చిత్రాలున్న సామాగ్రితో పరీక్షకు అనుమతించబోమని ఇన్విజిలేటర్లు స్పష్టం చేశారు. దీంతో ఆ ప్యాడ్లను లోపలికి అనుమతించకపోవడంతో విద్యార్థులు పరీక్ష రాసేందుకు ఇబ్బందులు పడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో విద్యార్థులెవ్వరూ రాజకీయ నేతల చిత్రాలున్న సామగ్రితో పరీక్షకు రావద్దని అధికారులు సూచించారు. కొన్నేళ్లుగా ఎమ్మెల్యే వెంకట్‌గౌడ విద్యార్థులకు పరీక్షా సామగ్రిని ఉచితంగా అందజేస్తూవస్తున్నారు. అయితే ఈ ఏడాది కోడ్ అమల్లో వుండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సివచ్చింది.

ఈ విషయాన్ని పలమనేరు ఆర్‌డిఒ దృష్టికి తీసుకెళ్లగా ఇది కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఇలాంటివి అనుమతించవద్దని ఎంఇఒలకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు.



ఎమ్మెల్యే వెంకట గౌడ్ పంపిణీ చేసిన ప్యాడ్లతో విద్యార్థులు

హెచ్‌ఎం తప్పిదంతో పరీక్ష రాయలేకపోయిన వికలాంగ విద్యార్థి

శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు ఓ హెడ్‌మాస్టర్ తప్పిదం కారణంగా వికలాంగ విద్యార్థి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. చిలమత్తూరు మండలం కోడూరు పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వరుణ్‌కుమార్ రెడ్డి వికలాంగుడు (ఇంటాక్టువలీ డిసబులిటీ). పరీక్ష రాయడానికి విద్యార్థికి శరీరం సహకరించదు. తనకు తోడుగా మరొకరితో పరీక్ష రాయడానికి అవకాశం ఉంటుంది. అయితే పరీక్ష ఫీజు చెల్లించే సమయంలో వైకల్య సర్టిఫికెట్‌తో హెడ్‌మాస్టర్ దరఖాస్తు చేయాలి. అయితే ఆయన సర్టిఫికెట్ సమర్పించకపోవడంతో పరీక్ష రాసేందుకు మరొకరి సహాయం లేకుండా పోయింది. దీంతో ఆ విద్యార్థి తొలిరోజు పరీక్ష రాయలేకపోయాడు. దీంతో తీవ్ర ఆవేదన గురయ్యాడు. ఈ విషయంపై ఎంఇఒను సంప్రదించగా హెచ్‌ఎం తప్పిదమే వల్లే ఇలా జరిగిందన్నారు. వైకల్య సర్టిఫికెట్, హాల్ టికెట్ ఆధార్ ఆధారంగా విద్యార్థికి (స్క్రైబ్) వలంటీర్‌ను పరీక్ష కేంద్రం ఛీఫ్ అనుమతించవచ్చని తెలిపారు.

మోడల్ కోడ్‌పై స్క్రీనింగ్ కమిటీ

- నేడు సిఎస్, సిఇఒ ఉమ్మడి సమీక్ష

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళికి సంబంధించి వచ్చే ఫిర్యాదులను ప్రాథమికంగా పరిశీలించేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నతస్థాయి స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ మేరకు సిఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పంపాల్సిన నియమావళి ప్రతిపాదనలు ముందుగా ఈ కమిటీ అధ్యయనం చేసిన తరువాతే పంపాల్సి ఉంటుంది. ఈ కమిటీలో ప్రతిపాదనకు సంబంధించిన శాఖ, సాధారణ పరిపాలనశాఖల్లోని ప్రత్యేక సిఎస్, ముఖ్య కార్యదర్శి, కార్యదర్శిల్లో ఒకరు సభ్యులుగా ఉంటారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు రాష్ట్రాల్లోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారుల ద్వారా కొన్ని, ప్రభుత్వ శాఖల ద్వారా మరికొన్ని ప్రతిపాదనలు వెళ్తున్నాయి. ఇకపై కమిటీ ముందుగానే వాటిని అధ్యయనం చేయాల్సి ఉంటుందని తాజాగా కేంద్ర ఎన్నిక సంఘం స్పష్టం చేసింది. ఇప్పటికే ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో, రాష్ట్ర సిఇఒ వెబ్‌సైట్‌లో పూర్తి స్థాయి కోడ్ నిబంధనలు, మార్గదర్శకాలు ఉన్నాయని, వాటిని పరిశీలిస్తూ రాష్ట్ర కమిటీ ప్రతిపాదనలు పంపాలని సిఇసి పేర్కొంది. నేరుగా ఎటువంటి ప్రతిపాదనలు పంపించొద్దని సిఇసి స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, సిఎస్ విస్తృత స్థాయి సమీక్షను మంగళవారం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొనాలని సిఎస్ ఆదేశించారు.

రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టుల రద్దు పట్ల హర్షం

- ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర సరిహద్దుల్లో వున్న చెక్‌పోస్టులను రద్దు చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు కాంగ్రెస్ ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర సరిహద్దులోని అన్ని చెక్‌పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియ మొదలైనందున అక్రమంగా నగదు రవాణా తనిఖీల కోసమే ఈ ఎన్నికలు ముగిసే వరకు చెక్‌పోస్టులు పని చేస్తాయని పేర్కొన్నారు. ఇకపై ఈ చెక్‌పోస్టుల్లో లారీలను ఆపి ఎలాంటి తనిఖీలు చేయరని, ఈ అంశాన్ని రాష్ట్రంలోని లారీ యజమానులు, డ్రైవర్లు గమనంలో వుంచుకోవాలని కోరారు.

ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల (ప్రకాశంజిల్లా)



ప్రసన్న కుమార్ (ఫైల్)



వలి (ఫైల్)

ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన ప్రకాశం జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల వివరాల మేరకు.. పెద్దదోర్నాల మండలంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కొండెబోయిన ప్రసన్న కుమార్ (12) దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి, దూదేకుల వలి(9) దోర్నాల మండల పరిషత్ పాఠశాల (మెయిన్) నాల్గవ తరగతి చదువుతున్నారు. వీరిద్దరూ స్నేహితులు. ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ఈత కొట్టేందుకు సమీప యడవల్లి గ్రామ సమీపంలోని బలిజేపల్లి దారిలోని జీరుకొండ పైనున్న క్వారీ గుంత వద్దకు వెళ్లారు. ఒడ్డున ఈత ఆడుకుంటూ లోతుల్లోకి వెళ్లిపోయారు. బయటకు రాలేక ఊపిరాడక ఇద్దరూ మరణించారు. సోమవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు గమనించి క్వారీ గుంతలో తేలియాడుతున్న మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని వలిగా గుర్తించారు. వారు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. గట్టుపైన రెండు జతల దుస్తులు, రెండు జతల చెప్పులు ఉండడంతో మరో మృతదేహం కూడా క్వారీలో ఉండవచ్చని భావించారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రసన్న కుమార్ మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో భగత్‌సింగ్ వర్ధంతి

- ఎపి రైతు సంఘాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ దినంగా పేర్కొంటూ భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించాలని ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు కోరారు. సోమవారం విజయవాడలోని ఎంబివికెలో రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన యువ కిశోరాలు షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ అమరుల దినోత్సవాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. బడా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు దోచిపెట్టేందుకు అనుకూల చట్టాలను అమలు చేసే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా యావత్తు ప్రజానీకం పోరాడాలన్నారు. లఖింపూర్‌ఖేరీ ఘటనకు ప్రధాన సూత్రధారి అయిన అజయ్‌మిశ్రాకు ఖేరీ ఎంపి అభ్యర్థిగా సీటు ఇచ్చారని, అతనిని ఓడించేందుకు కృషి చేయాలని కోరారు. ఎలక్టోరల్ బాండ్లు అతిపెద్ద కుంభకోణమని, ఈ ఎన్నికల్లో బాండ్ల ద్వారా బిజెపి నిధులు సమకూర్చుకుందని విమర్శించారు. దీనిపై విచారణ జరపాలని కోరారు. ఢిల్లీ నిరసనల్లో 400 మంది రైతులను మానసికంగా, శారీరకంగా హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడ్డ, ప్రాణాలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రైతు నాయకులను గృహ నిర్బంధం చేశారని, రైళ్లు సకాలంలో నడపకుండా ఆలస్యం చేసేలా కేంద్రం కుట్ర చేసిందని విమర్శించారు. రైతు నాయకులు కెవివి ప్రసాద్ మాట్లాడుతూ.. డబ్బు, అధికారం, కండబలంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. రైతులకు ఆహార పానియాలు అందకుండా తీవ్ర హింసకు గురిచేశారని పేర్కొన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ, ఐఎఫ్‌టియు నాయకులు పొలారి, ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి ఎం హరిబాబు, జమలయ్య, సింహాద్రి ఝాన్సీ, డి హరినాథ్, ఆంజనేయులు, మరీదు ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించే కుట్ర

- ఎపి రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య

ప్రజాశక్తి - కాకినాడ



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య

భారతదేశ వ్యవ సాయ రంగాన్ని కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. 'ఢిల్లీలో రైతాంగ పోరాటం విశిష్టత-కార్మిక, ప్రజా మద్దతు ఆవశ్యకత' అనే అంశంపై విఎస్‌ఆర్ ఐడియల్ స్టడీ సెంటర్ ఆధ్వర్యాన కాకినాడలోని యుటిఎఫ్ హోమ్‌లో సోమవారం సదస్సు నిర్వహించారు. ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకుడు వాసంశెట్టి సూర్యారావు 5వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ సదస్సులో కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నాయకత్వంలో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ భూములను కారు చౌకగా అదానీ, అంబానీలకు అప్పగించేందుకు కుట్రలు చేస్తోందన్నారు. అందులో భాగమే మూడు వ్యవసాయ చట్టాలని తెలిపారు. కోట్లాది మంది రైతాంగాన్ని దగా చేసి అప్రజాస్వామికంగా పార్లమెంట్‌లో వ్యవసాయ నల్ల చట్టాలను ఆమోదించిందని విమర్శించారు. అందుకు ప్రతిఫలమే బిజెపి ఎన్నికల బాండ్లు రూపంలో రూ.వేల కోట్ల ముడుపులు అందుకుందని అన్నారు. రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించి చట్టం తెస్తానన్న మోడీ అందుకు భిన్నంగా మొత్తం వ్యవసాయాన్ని రైతుల నుంచి గుంజుకుంటోందని విమర్శించారు.



పాత గాజువాకలో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

గంగవరం పోర్టు కాలుష్యాన్ని అరికట్టాలి

- సిపిఎం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి -గాజువాక (విశాఖపట్నం)

అదాని గంగవరం పోర్టు కాలుష్యాన్ని అరికట్టాలని, విశాఖ జగ్గు జంక్షన్ మీదుగా పోర్టు భారీ వాహనాల రాకపోకల నిషేధించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన పాత గాజువాక జంక్షన్‌లో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ.. గాజువాక నియోజకవర్గంలోని 64వ వార్డు నుంచి 88వ వార్డు పరిధిలో సుమారు ఏడు లక్షల మంది ప్రజలు గంగవరం పోర్టు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రసాయనాలు, బొగ్గుతో కూడిన దుమ్ము ధూళి వల్ల చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఏదో ఒక వ్యాధికి గురవుతున్నారని చెప్పారు. యారాడ కొండ దాటి మల్కాపురం వరకు కాలుష్యం వెదజల్లుతోందని తెలిపారు.

ఈ విషయాన్ని గంగవరం పోర్టు యాజమాన్యం దృష్టికి అనేకసార్లు సిపిఎం తీసుకెళ్లిందని వివరించారు. సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ.. పోర్టు భారీ వాహనాలు జగ్గు జంక్షన్ మీదుగా కాకుండా వేరే మార్గం ద్వారా మళ్లించాలని కోరారు. ఈ రాకపోకలు వల్ల అదే దారిలో ఉన్న మున్సిపల్ కార్యాలయం, గాజువాక తహశీల్దార్ కార్యాలయాలకు వచ్చే వారు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. సిపిఎం నాయకులు కెఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. సిపిఎం నాయకులు ఎ లోకేశ్వరరావు మాట్లాడుతూ.. పోర్టు యాజమాన్యం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు పాలూరు లక్ష్మణస్వామి, ఎం శ్రీదేవి, పల్లెల నర్సింగరావు పాల్గొన్నారు.

అదానీ లంచాలపై అమెరికా సంస్థ విచారణ..!

- పడిపోయిన షేర్ల విలువ



న్యూఢిల్లీ : భారత్‌లో ఇంధన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో అనుకూలంగా వ్యవహరించేలా అదానీ గ్రూప్ లేదా గౌతం అదానీ సహా కొందరు వ్యక్తులు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలపై అమెరికా దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టిందని సమాచారం. ఈ విషయమై న్యూయార్క్‌లోని యుఎస్ అటార్నీ జనరల్ ఆఫీస్, జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఫ్రాడ్ యూనిట్ విచారణ జరపుతున్నట్లు బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దీంతో సోమవారం భారత స్టాక్ మార్కెట్లలో అదాని కంపెనీల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఎనర్జీ కంపెనీ అజ్యూర్ పవర్ గ్లోబల్ పైనా దర్యాప్తు జరుగుతుందని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. అదానీ సంస్థ లేదా గౌతం అదానీతో సహ కంపెనీకి చెందిన వ్యక్తులు ఇంధన ప్రాజెక్ట్‌పై అనుకూలమైన నిర్ణయాల కోసం భారత్‌లోని అధికారులకు డబ్బు చెల్లించడంలో పాలుపంచుకున్నారా..? అనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని సమాచారం. అమెరికాలో అదానీ గ్రూప్ లిస్టింగ్ కానప్పటికీ అక్కడి కంపెనీలు అదానీ గ్రూపులో పెట్టుబడులను కలిగి ఉన్నందున అక్కడి సంస్థలు దర్యాప్తు జరపడానికి వీలుంది. కాగా.. తమ ఛైర్మన్‌పై ఎలాంటి విచారణ జరుగుతున్నట్లు తమకు సమాచారం లేదని అదాని గ్రూప్ తెలిపింది. ఈ రిపోర్ట్‌తో అదానీ గ్రూపులోని 10 స్టాక్స్ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో అదాని ఎంటర్‌ప్రైజెస్ 4 శాతం నష్టపోయింది. తుదకు 0.71 శాతం నష్టంతో రూ.3,110 వద్ద ముగిసింది. అదాని ఓర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదాని విల్మర్, అదాని పవర్, అదాని టోటల్ గ్యాస్, అదాని ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ సూచీలు 2-3 శాతం మధ్య ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. అదాని గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలకు పాల్పడుతోందని.. కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటుందని.. విదేశాల్లో అనేక డొల్ల కంపెనీలను కలిగి ఉందని 2023 జనవరిలో అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఆఫీసుకు రాకపోతే పదోన్నతులుండవ్..

- ఉద్యోగులకు డెల్ వెల్లడి

న్యూఢిల్లీ : కార్యాలయాలకు రాకుండా ఇంకా ఇంటి వద్ద నుంచే పని చేస్తామంటే అలాంటి ఉద్యోగులకు పదోన్నతులు ఉండవని డెల్ స్పష్టం చేసింది. ల్యాప్‌టాప్‌లు తయారు చేసే ఈ కంపెనీలోని ముఖ్యంగా ఐటి విభాగంలో హైబ్రిట్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజుల పాటు కార్యాలయాల నుంచి పని చేయాలని డెల్ ఇటీవల ఉద్యోగులకు తెలిపింది. తాజాగా దీన్ని పూర్తి స్థాయిలో ఆఫీసులకు రావాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. రిమోట్ వర్కర్లు పదోన్నతులు రావని, కంపెనీలో అంతర్గతంగా రోల్స్ మార్చేందుకు అనుమతించబోమని కంపెనీ స్పష్టం చేసింది. డెల్ పని గురించే ఆలోచిస్తుందని, ప్రాంతం గురించి కాదని, ప్రతి బృందంలోనూ 10 నుంచి 15 శాతం ఉద్యోగులు రిమోట్ వర్కర్లేనని ఓ సీనియర్ ఉద్యోగి తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులంతా విధిగా తిరిగి కార్యాలయాల నుంచి పని చేయాలనే నిబంధలను కఠినంగా అమలు చేస్తోన్నట్లు స్పష్టం చేసింది.

వెల్స్పన్ లివింగ్‌కు గ్రేట్ ప్లేస్ టు వర్క్ గుర్తింపు

ముంబయి : వెల్స్పన్ లివింగ్ లిమిటెడ్‌కు గ్రేట్ ప్లేస్ టు వర్క్ గుర్తింపు దక్కిందిద. ఉద్యోగుల అభిప్రాయాల ఆధారంగా రూపొందించిన ట్రస్ట్ ఇండెక్స్ గ్రాండ్ మీన్ స్కోర్ 96 శాతం పొందడంతో మార్చి 2024 నుండి మార్చి 2025 వరకు ఈ గుర్తింపు లభించింది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ అనేది వర్క్‌ప్లేస్ కల్చర్‌పై గ్లోబల్ అథారిటీ. 1992 నుండి ప్రపంచవ్యాప్తంగా 150 పైగా దేశాల్లో 10 కోట్ల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను సర్వే చేశారు.

మనవడికి రూ.240 కోట్ల షేర్ల గిఫ్ట్

- ఇన్ఫోసిస్ నారాయణమూర్తి నిర్ణయం



బెంగళూరు : ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి నాలుగు నెలల తన మనవడు ఏకాగ్రాహ్ రోహన్ మూర్తికి రూ.240 కోట్ల విలువైన షేర్లను బహుమతిగా ఇచ్చారు. రోహన్ మూర్తికి 15లక్షల ఇన్ఫోసిస్ షేర్లు రాసిచ్చారు. ఇవి కంపెనీలో మొత్తం విలువలో షేర్లు 0.04 శాతంగా ఉన్నాయి. ప్రస్తుతం నారాయణ మూర్తికి కంపెనీలో 0.40 శాతం విలువ చేసే దాదాపు 1.51కోట్ల షేర్లున్నాయి. తన మనవడికి గిఫ్ట్‌గా ఇచ్చిన షేర్లను మినహాయిస్తే 0.36 శాతానికి వాటా తగ్గింది. దీంతా రోహన్ మూర్తి యంగ్ మిలియనీర్‌గా నిలిచారు.

టిసిఎస్‌లో 2.34 కోట్ల షేర్ల విక్రయం..!

- రూ.9,300 కోట్ల సమీకరణలో టాటా సన్స్

ముంబయి : టాటా గ్రూపులోని అత్యంత కీలకమైన ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లోని 2.34 కోట్ల షేర్లను బ్లాక్ డీల్‌లో విక్రయించే యోచనలో ఉంది. ఒక్కో షేర్‌ను రూ.4,001 ధరతో అమ్మకానికి పెట్టడం ద్వారా రూ.9,362 కోట్ల (1.13 బిలియన్ డాలర్లు) నిధులను సమీకరించాలని టాటా సన్స్ భావిస్తోందని సమాచారం. ఇది టిసిఎస్‌లో 0.65 శాతం వాటాకు సమానం. ఈ షేర్ల విక్రయానికి సిటీ గ్రూప్, జెపి మోర్గాన్ బ్యాంకులను టాటా సన్స్ నియమించినట్లు సమాచారం. టిసిఎస్‌లో టాటా సన్స్ సంస్థకు 72.38 శాతం వాటాలు ఉన్నాయి. 0.65 శాతం వాటాల విక్రయం ద్వారా వచ్చిన నిధులను రుణాల చెల్లింపునకు ఉపయోగించాలని టాటా సన్స్ భావిస్తోందని ఆ వర్గాల సమాచారం. దీనిపై టాటా సన్స్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు స్పందించడానికి నిరాకరించాయి.

బిల్లులపై తగ్గిన వత్తిడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఆర్థికశాఖ చెల్లించాల్సిన భారీ బిల్లులపై ఎన్నికల కోడ్ ప్రభావం చూపిస్తోంది. ఇన్నాళ్లూ బిల్లుల బకాయిల కోసం పెద్ద ఎత్తున సిఫార్సులు రావడంతో వత్తిడికి గురైన ఆర్థికశాఖపు ఇప్పుడు ఆ వత్తిడి కొంతవరకు తగ్గినట్లు కనిపిస్తోంది. దీంతో సాధారణ బిల్లులకే ప్రాధాన్యత ఇస్తూ, పెద్ద పెద్ద బిల్లులను పక్కనపెడుతున్నట్లు తెలిసింది. అయినా వస్తున్న కొన్ని సిఫార్సు లేఖలను అధికారులు పక్కన పెట్టేస్తున్నారని సమాచారం.

ఆర్థికశాఖ నుంచి భారీగా చెల్లింపులు జరగాల్సిన బిల్లులు ఉన్నాయి. ఉద్యోగులకు, కాంట్రాక్టర్లకు, ఇతర శాఖలకు చెల్లించాల్సిన మొత్తం లక్ష కోట్లకుపైగానే ఉంటుంది. వీటిని చెల్లించేందుకు నిధులు లేక వచ్చిన వారిని వచ్చినట్టే వెనుకకు పంపించేస్తున్నారు. మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయంలోని కీలక అధికారులు చెప్పిన కొన్ని బిల్లులను మాత్రమే ఇన్నాళ్లూ చెల్లిస్తున్నారు. ఇదే సమయంలో తమకు కావాల్సిన పెద్దపెద్ద కాంట్రాక్టర్లకు కూడా కొంతవరకు చెల్లింపులు జరుగుతున్నాయి. ఎంతగా చేసినా ఇంకా భారీగానే బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో అనునిత్యం వత్తిళ్లు వస్తూనే ఉన్నాయి.

ఇప్పుడు ఎన్నికల కోడ్ రావడంతో ప్రజాప్రతినిధులు, మంత్రుల నుంచి వచ్చే సిఫార్సులకు ఆర్థికశాఖ స్పందించడం లేదని తెలిసింది. వారి ద్వారా చెప్పించుకుంటూ వస్తున్న వారికి త్వరలో చెల్లింపులు చేస్తామంటూ వెనుకకు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా ఎన్నికల నియమావళి అంటూ బిల్లుల కోసం వచ్చే వారి నుంచి తప్పించుకుంటున్నారట. అయితే 'కావాల్సిన' వారికి మాత్రం ఆర్థికశాఖ నుంచి బిల్లుల చెల్లింపులు లోపాయికారీగా జరిగిపోతూనే ఉన్నాయని, ఈ ఎన్నికల కోడ్ అన్నది చిన్న చిన్న కాంట్రాక్టర్లకేనని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎసిబికి చిక్కిన ఇన్‌ఛార్జి ఎఇ

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో ఇన్‌ఛార్జి ఎఇ తోట ఈశ్వర్ ఎసిబి అధికారులకు సోమవారం పట్టుబడ్డారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం.. వెహికల్ డిపోలో చెత్త తరలింపు వాహనాల కాంట్రాక్టర్ సద్దాం హుస్సేన్‌కు సంబంధించిన వర్క్ ఆర్డర్ అగ్రిమెంట్ ఫైల్ ప్రాసెస్ చేసేందుకు ఈశ్వర్ రూ. 50 వేలు డిమాండ్ చేశారు. దీంతో చేసేది లేక హుస్సేన్ ఎసిబి అధికారులను ఆశ్రయించారు. హుస్సేన్ నుంచి రూ.50 వేలు తీసుకుంటుండగా ఈశ్వర్‌ని ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఎసిబి డిజి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి స్నేహిత, విజయవాడ డిసిపి బంగార్రాజు, గుంటూరు డిఎస్‌పి సత్యానందం, సిఐలు నాగరాజు, సత్యనారాయణ, శ్రీనివాసరావు కలిసి ఇన్‌ఛార్జి ఎఇని అరెస్టు చేశారు.



ల్యాండింగ్ అయిన విమానం


హైవేపై ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్

- ఎమర్జెన్సీ ల్యాండింగ్ ట్రయల్ రన్ విజయవంతం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై నిర్వహించిన ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విజయవంతమైంది. అత్యవసర పరిస్థితులలో విమానాలు కిందకు దిగడానికి కోరిశపాడు మండలం పిచికల గుడిపాడు వద్ద 16 నెంబర్ జాతీయ రహదారిపై 4.1 కిలో మీటర్ల పొడవునా ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ నిర్మించారు. భారత వైమానిక దళం అధికారులు ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ సోమవారం నిర్వహించారు. ఈ .ట్రయిల్ రన్ కార్యక్రమానికి ఒంగోలు జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ పర్యవేక్షణలో 524 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు. ఉదయం నుంచి జాతీయ రహదారిపై వాహనాలను దారి మళ్లించారు. ఈ సందర్భంగా ఎస్‌సి మాట్లాడుతూ వరదలు, భూకంపాలు, ప్రకృతి విపత్తులతోపాటు అత్యవసర పరిస్థితులలో విమానాలకు ల్యాండింగ్ సౌకర్యం కల్పించారని తెలిపారు. గత డిసెంబర్‌లో ట్రయిల్ రన్ విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెండో దఫా వైమానిక దళం అధికారులు నిర్వహించిన ఎయిర్ క్రాఫ్ట్ ల్యాండింగ్ ట్రయల్ రన్ విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్‌యు 30, హెచ్ఎహెచ్ఎడబ్ల్యుకెఎన్ 32, డోర్నియర్ ఎయిర్ క్రాఫ్ట్‌లతో ట్రయల్ రన్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైమానిక దళ అధికారులు విజయ్‌మీనన్, జెపి.యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వెలువడినది



ప్రమాదంలో పౌరసత్వం!
ఎన్నికల ముంగిట బిజెపి మరో దుర్మార్గం
స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనకపోగా, దానికి ద్రోహం చేసిన వారు మనల్ని మన పౌరసత్వం నిరూపించుకోవాలని కోరడమేమిటని ప్రజాతంత్ర, లౌకిక వాదులంతా ఏక కంఠంతో నిగ్గదీయాలి, సిఎఎ- ఎన్‌ఆర్‌సిని తిప్పికొట్టాలి.
వెల : 10/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోర్ నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099057
PSBH

ప్రచురణ
లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక
ఆవాజ్ కమిటీ ఆంధ్రప్రదేశ్

సంపాదకీయం

బూటకపు మాటలు

బిజెపి, టిడిపి, జనసేన ఆదివారం చిలకలూరిపేటలో ఆర్భాటంగా నిర్వహించిన ఉమ్మడి ఎన్నికల సభకు ముఖ్యాతిథిగా విచ్చేసిన ప్రధాని మోడీ తన ప్రసంగం యావత్తూ ఊక దంచారు. మోడీ ఉత్తుత్తి మాటలకు టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ సభాముఖంగా మహదానందం పొందారు. ఆనక మోడీ స్తుతిలో ఉబ్బితబ్బిబ్బయ్యారు. రానున్న ఎన్నికల కోసం ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీలూ పొత్తు కుదుర్చుకున్నాక మొదటి సభ అని, మోడీ రాష్ట్రానికి ఎనలేని హామీలిస్తారని టిడిపి, జనసేన ఊదరగొట్టాయి. కాగా కేంద్రంలో పీఠమెక్కాక పదేళ్లలో ఎ.పి.కి ఏం చేశారు, వచ్చే ఐదేళ్లలో ఏం చేయబోతున్నారో మోడీ మాటమాత్రమైనా ప్రస్తావించలేదు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పిఎం కిసాన్, పక్కా ఇళ్లు, జల్‌జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్, వంటి పథకాలను ఏకరువు పెట్టారు. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ అన్యాయం చేసిందన్న ప్రధాని, నష్టపోయిన రాష్ట్రానికి ప్రత్యేకంగా కేంద్రం ఇచ్చిందేమిటో, విభజన చట్టంలోని హామీలెందుకు ఇవ్వలేదో చెప్పకుండా దాట వేశారు. 11 కేంద్ర సంస్థలను నెలకొల్పామని గొప్పగా పేర్కొనగా, నేటికీ వాటి భవనాలు మొండి గోడల దశలోనే ఉన్నాయన్న వాస్తవాన్ని కావాలనే దాచి పెట్టాలని చూశారు. మోడీ ప్రసంగం ఆద్యంతం దగా, ద్రోహం, వంచన అని ప్రజలకు అర్థమైంది.

ప్రజాగళం పేరిట నిర్వహించిన సభలో ఎక్కడా ప్రజల ప్రస్తావన లేదు. అధికారం తప్ప జనం సమస్యలు మూడు పార్టీలకూ పట్టలేదు. ఎన్‌డిఎ కి 400 సీట్లు, రాష్ట్రంలో ఎన్‌డిఎ సర్కారు... ఇవే కూటమి లక్ష్యాలుగా నేతలు ప్రకటించారు. డబుల్ ఇంజిన్ సర్కారు వస్తే వికసిత భారత్, వికసిత ఎ.పి. అన్నారు. పదేళ్లలో మొదటి నాలుగేళ్లూ రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వమే ఉంది. డబుల్ ఇంజిన్ సర్కార్‌లో రాష్ట్రానికి బిజెపి ఏం చేసింది? ప్రత్యేక హోదా, విభజన హామీలు ఎందుకు అమలు కాలేదు? అవి ఇవ్వలేదనేగా ఎన్‌డిఎ నుంచి టిడిపి నిష్క్రమించి, కేంద్రంపై, మోడీపై బాబు ఆందోళనలు, దీక్షలు చేసింది! బిజెపి పాచిపోయిన లడ్డూలిచ్చిందని పవన్ సైతం బిజెపిని దుమ్మెత్తి పోయలేదా? గడచిన ఐదేళ్లలో రాష్ట్రానికి బిజెపి ఏం ఒరగబెట్టిందని మళ్లీ ఆ పార్టీతో టిడిపి, జనసేన అంటకాగేది? పొత్తు పెట్టుకున్నాక నిర్వహించిన తొలి సభలోనైనా ప్రధానితో రాష్ట్రానికి ఏం చేయిస్తారో స్పష్టంగా చెప్పించకుండా పొత్తు రాష్ట్రాభివృద్ధి కోసమనడం ఎంతమాత్రం నప్పదు. ఈసారి ఎన్‌డిఎకి ఓటేస్తే అభివృద్ధికి పునాది పడుతుందన్నారు మోడీ. పదేళ్లలో పునాది వేయకుండా మోసగించి, మళ్లీ ఓట్లేస్తే పునాది వేస్తామంటే ప్రజలు నమ్మేదెలా? పార్టీల పునర్ కలయిక రాష్ట్ర పునర్నిర్మాణానికనడం ఒట్టి బూటకం.

వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది, జగన్ ప్రభుత్వం అవినీతిలో మునిగిపోయింది, ప్రజలు ఆ ప్రభుత్వంపై ఆగ్రహంగా ఉన్నారు, ఎన్‌డిఏని గెలిపించేందుకు సంకల్పం తీసుకోవాలన్నారు మోడీ. రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడానికి జగన్ దోషి అయితే, ఇస్తామన్న హోదా, విభజన హామీలు ఇవ్వని బిజెపి అంతకంటే పెద్ద దోషి. చిన్న చిన్న అవినీతి కేసుల్లోనే ఇ.డి, సిబిఐ వస్తుండగా, అవినీతిలో మునిగిందంటున్న జగన్‌పై ఎందుకు రాలేదు? జగన్‌పై మోడీ ఆచితూచి విమర్శించారని అర్థమవుతుంది. జగన్ ప్రభుత్వానికి అండగా నిలబడిన బిజెపితో టిడిపి, జనసేన ఎందుకు పొత్తు పెట్టుకున్నట్లు? జగన్ కూడా ప్రధాని విమర్శలపై జవాబివ్వాలి. ఆంధ్రాకొచ్చి మోడీ 'ఇండియా' బ్లాక్‌పై విమర్శలు చేయడం వ్యూహాత్మకమే. మోడీ తెలుగులో కొన్ని పదాలు పలికి ప్రజలను ఆకట్టుకోవాలని యత్నించారు. ఎన్‌టిఆర్ సినిమాల్లో రాముడు, కృష్ణుడు పాత్రల్లో జీవించిన విషయం అయోధ్యలో బాలరాముని ప్రతిష్ట సమయంలో తనకు గుర్తుకొచ్చిందంటూ మత ఎజెండా ప్రయోగించారు. కోటప్పకొండ ప్రస్తావనా అందులో భాగమే. కాగా ఎన్‌టిఆర్ బాబ్రీ మసీదు కూల్చివేతను వ్యతిరేకించిన విషయం, ఫెడరలిజం పరిరక్షణకు ఆయన చేసిన పోరాటాన్ని ఉద్దేశపూర్వకంగానే మోడీ విస్మరించారు. పదేళ్లుగా రాష్ట్రానికి ద్రోహం చేసి, ఇప్పుడు ఏదో చేస్తామంటే ప్రజలు విశ్వసించరు. అటు వైసిపిని ఇటు టిడిపిని తమ చెప్పుచేతల్లో బంధించడమే మోడీ ఎజెండా. బిజెపికి టిడిపి, జనసేన లొంగుబాటు, వైసిపి పాదాక్రాంతం రాష్ట్రానికి వినాశకరం. ప్రజలు విజ్ఞత చూపాల్సిన సమయమిది.

మంచి మాట





పోరాటం ఉన్న చోట త్యాగం ఉంటుంది. మరణం ఓ సాధారణ సంఘటన. మనం ప్రజల కోసం చనిపోయినప్పుడు అది విలువైన మరణం అవుతుంది. అయినప్పటికీ అనవసరమైన త్యాగాలు నివారించడానికి మన వంతు కృషి చేయాలి.

- మావో

పెట్టుబడిదారుల గుప్పెట్లో శాస్త్ర విజ్ఞాన పురోగతి

ప్రభాతం





మానవులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వగల శాస్త్ర విజ్ఞానం యొక్క పూర్తి ఫలితాలను పొందాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థను దాటి ముందుకు పోవడమే మార్గం అని ఈ యుగంలో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు గ్రహించారు. అందుకే, పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసే పోరాటాలు జరిగినప్పుడు వారంతా సోషలిజం వైపు నిలిచారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అటువంటి శాస్త్రవేత్తల్లో ఒకరు. అతడు సోషలిజాన్ని గట్టిగా సమర్థించడమే గాక, రాజకీయ కార్యకలాపాల్లో, సభల్లో కూడా పాల్గొనేవాడు. అందుచేత అమెరికన్ గూఢచారిసంస్థ ఎఫ్‌బిఐ అతడి చర్యలను రహస్యంగా కనిపెట్టడానికి, ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపడానికి గూఢచారులను నియమించింది. ఇది ఇప్పుడు అందరికీ తెలిసిన విషయమే.

గత సహస్రాబ్దిలో శాస్త్ర విజ్ఞానంలో జరిగిన వికాసం వెనుక ఒక పొసగని అంశం ఉంది. మామూలుగానైతే ఈ శాస్త్ర విజ్ఞాన వికాసం మానవుల స్వేచ్ఛను చాలా ఎక్కువ స్థాయిలో పెంపొందించగల శక్తి కలిగివుంది. మనిషికి, ప్రకృతికి నడుమ ఉన్న గతితార్కిక వైరుధ్యంలో మానవుడి సామర్థ్యాన్ని అది పెంచగలదు. నిరంతరం తనను తాను ప్రశ్నించుకుంటూ, ఆ ప్రశ్నలకు సమాధానాలను అన్వేషిస్తూ ఆ క్రమంలో శాస్త్రీయ విజ్ఞానం, కార్యాచరణ అనంతంగా అభివృద్ధి చెందుతూనేవుంటుంది. ఈ మొత్తం ప్రక్రియ అంతా మానవులు సమిష్టిగా విముక్తి పొందేందుకు దోహదం చేస్తుంది. కాని శాస్త్ర విజ్ఞాన అభివృద్ధి ద్వారా మానవులు పొందవలసిన స్వేచ్ఛ మాత్రం చాలావరకూ ఆచరణరూపం దాల్చలేదు. పైగా, కొద్దిమంది తక్కిన మానవులమీద, సమాజాలమీద సాగిస్తున్న ఆధిపత్యాన్ని మరింత బలంగా కొనసాగించడానికి ఈ శాస్త్రవిజ్ఞాన వికాసం తోడ్పడుతోంది.



ప్రభాత్ పట్నాయక్

అంటే మానవుల స్వేచ్ఛను మరింత పెంపొందించడానికి తోడ్పడవలసిన శాస్త్ర విజ్ఞానం ఆ మానవుల స్వేచ్ఛను మరింత కుదించడానికి, కొద్దిమంది ఆధిపత్యాన్ని పెంచడానికి తోడ్పడుతోంది. ఇదే ఆ పొసగని అంశం.

ఒకప్పుడు సమాజం (యూరోపియన్ సమాజం) చర్చి ఉక్కుపిడికిలిలో ఇరుక్కుని ఉండేది. శాస్త్రవేత్త గెలియో చేత బలవంతంగా దైవప్రార్థన చేయించిన వైనం గుర్తుకు తెచ్చుకోవచ్చు. అటువంటి ఉక్కుపిడికిలిని బద్దలుగొట్టిన తర్వాతనే శాస్త్రవిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందడం జరిగింది. ఐతే ఇదంతా బూర్జువావిప్లవంలో భాగంగా, ఫ్యూడల్ వ్యవస్థను కూలదోసే క్రమంలో భాగంగా జరిగింది. ఇందుకు 1640 నాటి ఇంగ్లీషు విప్లవం ఒక ఉదాహరణ. అంటే యూరప్ లో ఆధునిక శాస్త్రవిజ్ఞానం అభివృద్ధి మొదటినుంచీ పెట్టుబడిదారీ అభివృద్ధితో విడదీయలేనంతగా ముడిపడివుంది. అందుచేత శాస్త్ర పరిశోధనల ఫలితాలను ఏ ప్రయోజనాలకోసం వినియోగించాలనేది అప్పటినుంచీ పెట్టుబడిదారీ వర్గమే ప్రధానంగా నిర్ణయిస్తూవస్తోంది.

దీని ప్రభావం తాత్విక వాదనలపై కూడా పడింది. అకీల్ బిల్‌గ్రామీ వంటి తత్వ వేత్తలు ఈ ధోరణి పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ ధోరణి ఏమిటి ? ప్రకృతిని ఒక జడ పదార్థంగా పరిగణించడం, అటువంటి జడత్వాన్నే ప్రపంచంలో వివిధ మారుమూల ప్రాంతాల్లో జీవిస్తున్న ఆదివాసీలకు, స్థానిక తెగలకు కూడా ఆపాదించడం. ప్రకృతి శక్తులపై పశ్చిమ దేశాల ఆధిపత్యం (శాస్త్రవిజ్ఞానం ద్వారా) సమర్థనీయమేనని, దానితోబాటు మారుమూల ప్రాంతాల ప్రజలమీద కూడా సామ్రాజ్యవాద దేశాల ఆధిపత్యం న్యాయమేనని ఈ ధోరణిని అందిపుచ్చుకున్న తత్వ వేత్తలు చెప్తున్నారు. అంటే వాళ్ళు సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తున్నారన్నమాట.

మానవులకు సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వగల శాస్త్ర విజ్ఞానం యొక్క పూర్తి ఫలితాలను పొందాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థను దాటి ముందుకు పోవడమే మార్గం అని ఈ యుగంలో గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు గ్రహించారు. అందుకే, పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసే పోరాటాలు జరిగినప్పుడు వారంతా సోషలిజం వైపు నిలిచారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అటువంటి శాస్త్రవేత్తల్లో ఒకరు. అతడు సోషలిజాన్ని గట్టిగా సమర్థించడమే గాక, రాజకీయ కార్యకలాపాల్లో, సభల్లో కూడా పాల్గొనేవాడు. అందుచేత అమెరికన్ గూఢచారిసంస్థ ఎఫ్‌బిఐ అతడి చర్యలను రహస్యంగా కనిపెట్టడానికి, ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపడానికి గూఢచారులను నియమించింది. ఇది ఇప్పుడు అందరికీ తెలిసిన విషయమే. అతడి భావాల కారణంగానే ఆటం బాంబు తయారు చేయడానికి ఉద్దేశించిన మాన్‌హట్టన్ ప్రాజెక్టు లో ఐన్‌స్టీన్ ను భాగస్వామిని చేయడానికి భద్రతా కారణాల సాకుతో అనుమతినివ్వలేదు. ఐన్‌స్టీన్ మాదిరిగానే 20వ శతాబ్దపు అత్యుత్తమ శాస్త్రవేత్తలలో బ్రిటన్ కు చెందిన జె.డి బెర్నాల్ నుండి, జోసెఫ్ నీధం, జెబిఎస్ హాల్డేన్, హైమన్ లెవీ, జిహెచ్ హార్డీ, డొరొతీ హాడ్జ్‌కిన్, మరెందరో వామపక్ష ఉద్యమాలలో భాగస్వాములయ్యారు.

నయా ఉదారవాదం అమలు కావడంతో పరిస్థితిలో మౌలికమైన మార్పు వచ్చింది. శాస్త్రవిజ్ఞానం ఒక సరుకుగా మారింది. శాస్త్ర పరిశోధనలకు నిధులు సమకూర్చే బాధ్యతనుండి ప్రభుత్వం తప్పుకుంది. ఆ పనిని కార్పొరేట్లకు అప్పగించింది. దీని వలన పెట్టుబడిదారీ వ్యవస్థను అధిగమించి శాస్త్రవిజ్ఞానం పురోగమించాలనే తన రాజకీయ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం శాస్త్రవేత్తకు బాగా తగ్గిపోయింది. నిధులను సమకూర్చే ప్రైవేటు దాతలకు ఆమోదయోగ్యంగా ఉండే శాస్త్రవేత్తలు మాత్రమే రిసెర్చి ప్రాజెక్టులలో భాగం కావడానికి అనుమతి పొందగలుగుతారు. సోషలిస్టు భావాలపట్ల విశ్వాసం కలిగివుండడం శాస్త్రవేత్తకు ఉపయోగకరంగా ఉండే అంశంగా లేదు. దాతలనుండి విరాళాలను సేకరించగల సామర్థ్యం ఉంటేనే యూనివర్సిటీలలో పదవులు దొరుకుతాయి. ఇంతవరకూ విద్యా రంగంలో తమ భావాలను స్వేచ్ఛగా వెల్లడించే వీలు ఉండేది. ఇప్పుడు ఆ విషయంలో కూడా పరిమితులు ఏర్పడ్డాయి. శాస్త్రవిజ్ఞానం ఒక సరుకుగా మారడం అంటే శాస్త్రవేత్తలు రాజకీయంగా పాలకవర్గాలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడడం. తన పరిశోధన ద్వారా మానవులను మరింత స్వేచ్ఛా ప్రపంచం వైపు నడిపించాలనే లక్ష్యం కలిగివుండే హక్కు శాస్త్రవేత్తలకు లేకుండా పోతోంది. అందుచేత జరిగే శాస్త్ర పరిశోధనల పర్యవసానాలేమిటో పెద్దగా చర్చ జరగకుండానే వాటిని స్వీకరించడం, అమలు చేయడం జరుగుతోంది.

ఆ విధంగా ఆలోచనా రహితంగా నూతన శాస్త్రవిజ్ఞానాన్ని అమలులో పెట్టడం అనేది నేడు మన కళ్ళముందే కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ – ఎఐ) విషయంలో జరుగుతోంది. ఎఐ ని అమలు చేయడం వలన అనేక పర్యవసానాలు కలగవచ్చు. కాని ప్రస్తుతం నేను ఒక్కదాని గురించి మాత్రమే ఇక్కడ చర్చిస్తాను. అది ఎఐ ఫలితంగా కలిగే భారీ నిరుద్యోగం. ఈ మధ్య ఎఐ అమలును వ్యతిరేకిస్తూ హాలీవుడ్ స్క్రిప్ట్ రైటర్లు చేసిన సమ్మె పలువురి దృష్టిని ఆకట్టుకుంది. మానవ శ్రమను దేనినైనా చేయగల యంత్ర పరికరం వస్తే అది మానవులను శ్రమ నుండి విముక్తి చేస్తుంది. లేదా అదే మనుషులతో మరింత ఎక్కువ ఉత్పత్తిని అదే సమయంలో చేయించగలుగుతుంది. ఆవిధంగా ప్రజానీకానికి మరింత ఎక్కువ సరుకులను, సేవలను అందించగలుగుతుంది. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో మానవులకు బదులు వినియోగించగల కొత్త పరికరం ఏది వచ్చినా అది మానవుల కష్టాలను పెంచడానికే దారి తీస్తుంది. ఒకానొక పరికరం మానవుల ఉత్పాదకతను రెట్టింపు చేయగలుగుతుంది అనుకోండి. పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రతీ పెట్టుబడిదారుడూ ఆ పరికరాలను వినియోగించి తనవద్ద పని చేసే ఉద్యోగులలో సగం మందిని ఉద్యోగాలనుండి తొలగిస్తాడు. దీని ఫలితంగా కార్మికుల రిజర్వు సైన్యం (నిరుద్యోగం) రెట్టింపు అవుతుంది. అంతే కాక, ఉద్యోగాలు చేస్తున్న కార్మికుల జీతాలు కూడా ఏమీ పెరగవు. అందుచేత వేతనాలకు చెల్లించే మొత్తం సగానికి సగం తగ్గుతుంది. ఇంకోపక్క ఉత్పత్తి అయిన సరుకులో మిగిలిపోయేది పెరుగుతుంది. ఉత్పత్తి అయిన సరుకుకు సరిపడా డిమాండ్ లేనందువలన ఉత్పత్తిని తగ్గించవలసివస్తుంది. అప్పుడు నిరుద్యోగం మరింత పెరుగుతుంది.

ఇంగ్లీషు ఆర్థికవేత్త డేవిడ్‌రికార్డో సాంకేతిక స్థాయి పెరిగితే డిమాండ్ తగ్గి, దాని ఫలితంగా నిరుద్యోగం అదనంగా పెరుగుతుంది అన్న వాదనను గుర్తించలేదు. అతడు 'సే' యొక్క సూత్రాన్ని బలంగా నమ్మాడు." కొత్త సాంకేతిక పరిజ్ఞానం వచ్చినందువలన పెట్టుబడిదారుడికి మిగులు అదనంగా వస్తుంది. దానిని అతడు మళ్ళీ పెట్టుబడి పెడతాడు. అందుచేత అదనపు ఉద్యోగాల కలుగుతాయి. సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా వచ్చినందువలన మార్కెట్ లో డిమాండ్ ఏమీ తగ్గిపోదు. ఒకవేళ తగ్గినా అది తాత్కాలికమే. కొత్త పెట్టుబడులు రాగానే మళ్ళీ ఉపాధి పెరుగుతుంది. 'అంతేగాక, సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా ప్రవేశపెట్టక మునుపు ఉన్న ఉద్యోగాల కంటే అదనంగా ఉద్యోగాలు వస్తాయి." – ఇదీ సే సూత్రం సారాంశం. ఐతే ఈ సే సూత్రం ఆచరణలో వర్తించదు. మార్కెట్ ఎంతమేరకు పెరిగే అవకాశం ఉంది అన్నదానిని బట్టి పెట్టుబడులు అదనంగా వస్తాయి తప్ప సరుకు అమ్ముడుపోతే ఎంత లాభం వస్తుంది అన్నదానిని బట్టి కాదు. (ఒకవేళ ఇంతవరకూ విస్తరించని కొత్త మార్కెట్లకు విస్తరించే అవకాశం ఉంటే – వలస పాలన కాలంలో మాదిరిగా, లేక, మార్కెట్ లో డిమాండ్ పడిపోయినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుని డిమాండ్ ను నిలబెట్టే చర్యలు తీసుకునే వీలు ఉంటే అప్పుడు కొత్త టెక్నాలజీ వలన అదనపు నిరుద్యోగం రాకపోవచ్చు) సంపన్న పశ్చిమ దేశాల్లో కొత్త టెక్నాలజీ ప్రవేశం అదనపు నిరుద్యోగానికి దారి తీయకపోడానికి కారణం (1) వాళ్ళకి వలసదేశాల మార్కెట్లు అందుబాటులో ఉండడం, (దాని వలన కొత్త టెక్నాలజీ ప్రవేశం సంపన్న పశ్చిమ దేశాలలో కాకుండా వలసదేశాలలో భారీ నిరుద్యోగానికి దారి తీసింది. చిన్నచిన్న పరిశ్రమలు, చేతివృత్తులు దివాలా తీశాయి) అంటే నిరుద్యోగాన్ని వలసదేశాలకు ఎగుమతి చేశారన్నమాట. (2) మొదటి ప్రపంచ యుద్ధం వచ్చేవరకూ దాదాపు 19వ శతాబ్దం అంత కాలమూ యూరప్ నుంచి భారీగా కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లకు వలసలు నడిచాయి. దాని వలన యూరప్ లో నిరుద్యోగం తలెత్తినా, అది నిలవలేదు.

కాని ఈ రోజు పరిస్థితి పూర్తిగా భిన్నం. వలసవిధానం ఉనికిలో లేకపోవడం అనేది ఒక్కటే తేడా కాదు. సంపన్న పశ్చిమ దేశాలలో తగ్గే డిమాండ్ నంతటినీ భర్తీ చేయగల స్థితిలో మూడో ప్రపంచ దేశాలు లేవు. అదే విధంగా నయా ఉదారవాద విధానాల అమలు కారణంగా ప్రభుత్వం మార్కెట్ లో జోక్యం చేసుకోలేదు. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం విధించిన పరిమితులు, సంపన్నులమీద అధిక పన్నులు విధించకూడదన్న ఆంక్షలు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచుకునేందుకు లేకుండా కట్టడి చేస్తున్నాయి. ఇక కార్మికులమీద అదనపు పన్నులు వేస్తే దాని వలన స్థూల డిమాండ్ ఏమీ పెరగదు. అందుచేత పెట్టుబడివారీ విధానం కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు ను వినియోగిస్తే అనివార్యంగా భారీగా నిరుద్యోగం పెరుగుతుంది.

ఇదే సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో ఏవిధంగా ఉంటుందో చూడండి. ఏ రకమైన యాంత్రీకరణ అయినా, ఎఐ ని సైతం వినియోగించినా, అక్కడ కార్మికుల చాకిరీ తగ్గుతుంది కాని ఉపాధి పోదు. ఇక ఉత్పత్తి ఎంత జరగాలో, వేతనాలు ఏ స్థాయిలో ఉండాలో కేంద్రీకృతంగానే నిర్ణయించడం జరుగుతుంది. కనుక మార్కెట్ లో డిమాండ్ పడిపోదు. అందుచేత ఏ నష్టమూ కలగని రీతిలో కృత్రిమ మేధస్సును వినియోగించాలంటే అందుకు ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను అధిగమించి సోషలిజం వైపు పోవడం ఒక్కటే మార్గం.


(స్వేచ్ఛానుసరణ)

పెట్రోల్, డీజిల్ ధర రు.2 తగ్గింపు

మోడీ కుడుములేస్తున్నారు.. పండగ చేసుకుందామా!

విశ్లేషణ

త్వరలో ప్రపంచ జిడిపిలో జపాన్, జర్మనీలను వెనక్కు నెట్టి మూడవ స్థానం ఆక్రమించే ధనిక దేశంగా మనలను నరేంద్రమోడీ ముందుకు తీసుకుపోతున్నారు. టీవీలు చూడండి రోజూ ఎన్ని గ్యారంటీలను ప్రకటిస్తున్నారో, రామరాజ్యాన్ని తెచ్చారు, రామాలయాన్ని నిర్మించారు, ప్రపంచంలో తలెత్తుకొనేట్లు చేశారు. ఓట్ల కోసం మోడీ ఏమీ చేయరని బరాబర్ చెబుతున్నాం అంటూ భక్తులు ఊరూరా తిరుగుతున్నారు. అదే నిజమైతే "ధనికులైన" మన జనాలకు ముష్టి విదిల్చినట్లుగా తాజాగా పెట్రోలు, డీజిలు మీద లీటరుకు రు.2 తగ్గించటం అవమానించటం కాదా ? ఈ చర్యతో జనం పండగ చేసుకుంటున్నారని బిజెపి నేతలు చెబుతున్నారు. పూర్వం గ్రామాల్లో వృత్తుల వారికి పండుగల సందర్భంగా రైతులు తాము చేసుకున్న పిండివంటలు ఇస్తే ఎంతో సంతోషించేవారు(దీని అర్థం వృత్తుల వారిని కించపరచటం కాదు, అలాంటి పరిస్థితి గతంలో ఉందని చెప్పటమే.ఇప్పుడు ఇంకా ఎక్కడైనా అలా ఉందేమో తెలియదు). దాన్నుంచి వచ్చిందే కుడుమేస్తే పండగ అనే లోకోక్తి. ఇప్పుడు ముష్టివిదిల్చినట్లుగా రెండు రూపాయలు , గ్యాస్ సిలిండర్‌కు వంద ఇచ్చి బిజెపి వారు జనాలను డూ ఫెస్టివల్ (పండగ చేస్కో) అంటున్నారు.2022 ఏప్రిల్ ఆరు నుంచి చమురు ధరలను స్థిరంగా ఉంచిన పెద్దలు ఓట్లు కొల్లగొట్టాలని తప్ప ఇప్పుడు ఇంత స్వల్పంగా తగ్గించటానికి ప్రాతిపదిక ఏమిటి ? ఈ మాత్రానికే పండగ చేసుకొని ఓట్లు వేస్తామని ఎవరైనా అంటే అది వారిష్టం.



ఎం కోటేశ్వరరావు

అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగితే పెంచుతాం, తగ్గితే తగ్గించే విధానం అమలు జరుపుతున్నట్లు ప్రతి రోజూ సుప్రభాతం మాదిరి ధరలను ప్రకటించే వారు. రెండు సంవత్సరాలుగా ఎందుకు నిలిపివేసినట్లు ? ఎన్నికల్లో మీట నొక్కిన తరువాత తిరిగి పెంచరనే గ్యారంటీ ఏముంది ? కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం ప్లానింగ్ అండ్ ఎనాలసిస్ సెల్(పిపిఏసి) వెబ్‌సైట్‌లోని తాజా సమాచారం ప్రకారం పదేళ్ల యుపిఏ పాలనా కాలంలో 2004–05 నుంచి 2013–14 వరకు కేంద్ర ప్రభుత్వం లేదా చమురు ఉత్పత్తుల మార్కెటింగ్ కంపెనీలు వినియోగదారులకు ఇచ్చిన సబ్సిడీల మొత్తం రు.8,88,024 కోట్లు. అంటే సగటున ఏటా 88.8వేల కోట్లు అన్నమాట. నరేంద్రమోడీ పదేళ్ల పాలనలో ఈ మొత్తం రు.2,82653 కోట్లు మాత్రమే. అంటే ఏడాదికి సగటున 30.1వేల కోట్లు అన్న మాట. వీటిలో ప్రజాపంపిణీ కిరోసిన్, ఉజ్వల గ్యాస్ సబ్సిడీ ఉన్నాయి. ఒక వైపు సబ్సిడీలపై ఎడాపెడా కోత పెట్టిన మోడీ ప్రభుత్వం మరో వైపు చమురు రంగంలో జనంపై మోపిన భారమెంతో చూడండి. తొమ్మిది సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో మోడీ సర్కార్ పెంచిన పన్నులు, సెస్సులు,చమురు కంపెనీల నుంచి వచ్చిన రాబడుల మొత్తం రు.34,53,930 కోట్లు. అంటే సగటున రు.3.45లక్షల కోట్లు పిండుకుంది. అధికారానికి వచ్చిన తొలి ఏడాది అంటే అంతకు ముందు మన్మోహన్ సింగ్ సర్కార్ విధించిన పన్నులు, ఇతర రాబడి రు.1.72లక్షల కోట్లు మాత్రమే. అది 2021–22కి వచ్చేసరికి గరిష్టంగా రు.4.92లక్షల కోట్లకు పెరిగింది.

యుపిఏ పాలనలో 112 డాలర్లకు బ్యారెల్ ముడి చమురును దిగుమతి చేసుకుంటే వినియోగదారుల నుంచి వసూలు చేసింది పెట్రోలు రు.64.71, డీజిల్‌కు రు.40.26 మాత్రమే. ఇప్పుడు బ్యారెల్ ముడి చమురు ధర 82.41 డాలర్లు ఉంటే ఢిల్లీలో 96.67, 89.62గా ఎందుకు ఉన్నట్లు? తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోలు రేటు రు.109, 111 వంతున ఉన్నాయి, మరికొన్ని చోట్ల ఇంకా ఎక్కువ ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గినా వినియోగదారులపై భారాలు రెండేళ్లుగా ఎందుకు తగ్గించలేదు?ఎన్నికల ముందు లీటర్‌కు రూ.2 తగ్గించి, ఎన్నికల తరువాత మళ్లీ మోత మోగించరన్న గ్యారంటీ ఏమిటి?



2020లో మనదేశంలో 88.2 బిలియన్ లీటర్ల డీజిల్,37.2 బిలియన్ లీటర్ల పెట్రోలు(స్టాటిస్టా సమాచారం) వినియోగం మొత్తం 125.4బిలియన్ లీటర్లు. ఇప్పుడు రెండు రూపాయల చొప్పున తగ్గించారు గనుక ఏడాది పాటు అమలు చేస్తే 250.8బిలియన్లు అంటే 25వేల కోట్లు జనానికి విదిల్చి ఓట్లు కొల్లగొట్టాలని పథకం వేశారు.మోపిన భారం ఎంత ? తగ్గించిన ధర ఎంత ? తరువాత వినియోగం పెరిగి ఉంటే ప్రభుత్వానికి పన్ను ఆదాయం పెరిగినట్లే తగ్గింపు మొత్తం కూడా అదే దామాషాలో పెరుగుతుంది. జనం మరీ ఇంత అమాయకంగా ఉన్నారని, కుడుమేస్తే పండగ చేసుకొనే వారి మాదిరి కనిపిస్తున్నారా? పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాలకు చమురు ఉత్పత్తుల మీద వచ్చిన పన్ను, ఇతర రాబడి రు.22,19,558 కోట్లు అంటే సగటున 2.3 లక్షల కోట్లు. పదేళ్ల క్రితం వార్షిక రాబడి 1.6లక్షల కోట్ల నుంచి 2.3లక్షల కోట్లకు తప్ప కేంద్రం మాదిరి రు.1.72లక్షల నుంచి 3.45లక్షల కోట్లకు పెరగలేదు. కేంద్రం నుంచి పన్నుల్లో రాష్ట్రానికి వచ్చే వాటా సంగతేమిటని కొందరు ప్రశ్నించవచ్చు. ఎక్సైజ్, ఇతర పన్నులో రాష్ట్రాలకు వాటా ఉంటుంది తప్ప సెస్సుల పేరుతో మోపిన దానిలో ఒక్క పైసా కూడా రాదు. మోడీ మోపిందంతా సెస్సుల పేరుతోనే. ఈ విధంగా ప్రజల జేబులు కొల్లగొట్టారు.దానిలో ఓట్ల కోసం ఇప్పుడు నామమాత్రంగా తగ్గించి పండగ చేస్కోమనడం ప్రజలను హేళన చేయడం కాదా?

యుపిఏ పాలనలో 112 డాలర్లకు బ్యారెల్ ముడి చమురును దిగుమతి చేసుకుంటే వినియోగదారుల నుంచి వసూలు చేసింది పెట్రోలు రు.64.71, డీజిల్‌కు రు.40.26 మాత్రమే. ఇప్పుడు బ్యారెల్ ముడి చమురు ధర 82.41 డాలర్లు ఉంటే ఢిల్లీలో 96.67, 89.62గా ఎందుకు ఉన్నట్లు? తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోలు రేటు రు.109, 111 వంతున ఉన్నాయి, మరికొన్ని చోట్ల ఇంకా ఎక్కువ ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గినా వినియోగదారుల నుంచి ఇంతగా ధర వసూలుకు కారణమేమిటి అంటే విపరీతంగా సెస్సులను వడ్డించటం, రూపాయి మారకపు విలువ పతనాన్ని అరికట్టలేని అసమర్థతే తప్ప మరొక కాదు. వీటి గురించి నరేంద్రమోడీ దేశానికి ఇస్తున్న గ్యారంటీలు ఏమిటి అన్నది ప్రశ్న.

మోడీ సర్కార్ అసమర్థ నిర్వాకానికి ఇప్పుడు దేశ ప్రజలందరూ మూల్యం చెల్లించాల్సి వస్తోంది.ఎంతో కీలకమైన ఈ రంగంలోనే మన ప్రతిభ ఇలా ఉంటే దేశాన్ని ముందుకు తీసుకుపోతాం, అగ్రస్థానానికి చేరుస్తాం అంటే ఉట్టికి ఎగరలేని వారు స్వర్గానికి ఎగురుతాం అన్నట్లుగా ఉంది.

కరోనా సంక్షోభంలో కార్పొరేట్ శక్తులను నరేంద్రమోడీ సర్కార్ ఎలా ఆదుకున్నదో, జనం అప్పులపాలై దివాలా తీస్తే ధనికుల దగ్గర సంపద ఎలా పోగుపడిందో చూశాము.ఉక్రెయిన్ సంక్షోభం నేపథ్యంలో రష్యా నుంచి చౌకగా దిగుమతి చేసుకున్న ముడిచమురును శుద్ధి చేసి ఐరోపా దేశాల కోసం ఎగుమతి చేస్తూ కార్పొరేట్ కంపెనీలు లాభాలు నొల్లుకొంటున్నాయి. జనానికి ఎలాంటి ఉపశమనమూ లేదు. రష్యా నుంచి దిగుమతుల వలన మన జనానికి కలిగిన–కలుగుతున్న మేలు ఇదీ అని బిజెపిని చెప్పమనండి!

కవిత్వం

కోడ్ కూసింది!

ఎట్టకేలకు దేశమంతా
ఎన్నికల కోడ్ కూసింది..!
ప్రారంభాలు ఆగి పోయాయి
పాలకులకు పవర్ కట్ అయింది
విగ్రహాలకు ముసుగులు పడ్డాయి
నిగ్రహాలు లేని నేతలు స్వగహాలు
వీడుతున్నారు..!

కోట్లను ఇచ్చి సీట్లు తెచ్చుకుంటున్నారు
గెలుపు కోసం గంపెడు కలలు కంటున్నారు
ఏసీ కార్లలో పయనించిన నేతలు
ఎర్రటి ఎండలో పరుగులు తీస్తున్నారు
ఉచితాలతో జనతను ఊరిస్తున్నారు
తాయిలాలను చాటుగా అందిస్తున్నారు.!

చిరకాల శత్రువుతోనైనా చేతులు
కలుపుతున్నారు
గడప గడపలోన కుడి కాలు పెడుతూ
దండాలు పెడుతున్నారు మందహాసాలతో..!

ఉదయం నుంచి అర్ధ రాత్రి వరకూ
రాజకీయ నేతల రణగొణ ప్రచార యాత్ర
వాడ వాడలో మొదలయ్యేను ఎన్నికల జాతర
సీట్లు వచ్చిన వారికి అసమ్మతి కుంపట్లు
బీఫారాలు దక్కని నేతలు బైఠాయింపులు
అయిదేళ్ళ కొకసారి వచ్చిన ఈ ఎన్నికలలో
రహస్య బూత్ లలో పవిత్ర మైన ఓట్లు వేసి
నేతల జాతకాలను తిరగ రాస్తారు
ప్రజలు..!?

జి.సూర్యనారాయణ,
6281725659.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

త్రిపురలో సిపిఎం ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : త్రిపుర తూర్పు (ఎస్‌టి రిజర్వుడ్) లోక్‌సభ నియోజకవర్గానికి, అసెంబ్లీ ఉప ఎన్నిక జరిగే రామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సిపిఎం తన అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు సిపిఎం త్రిపుర రాష్ట్ర కమిటీ ప్రకటన విడుదల చేసింది. తూర్పు త్రిపుర నియోజకవర్గానికి పోటీ చేసేందుకు సిపిఎంకు చెందిన రాజేంద్ర రియాంగ్ బరిలోకి దిగనున్నారు. రామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా రతన్ దాస్ పోటీ చేయనున్నారు.

గవర్నర్ రవిపై మరోసారి సుప్రీంకోర్టుకు

- తమిళనాడు ప్రభుత్వం నిర్ణయం


తమిళనాడు సిఎం స్టాలిన్, గవర్నర్ ఆర్ఎన్ రవి (ఫైల్)

న్యూఢిల్లీ : తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి వ్యవహార శైలిపై ఆ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యే కె.పొన్ముడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ప్రభుత్వ ప్రతిపాదనను గవర్నర్ తిరస్కరించడంతో స్టాలిన్ ప్రభుత్వం ఈ పిటిషన్ వేసింది. తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సంఘ్వి, డిఎంకె రాజ్యసభ సభ్యులు, న్యాయవాది పి విల్సన్ ఈ పిటిషన్ వేశారు. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు ఈ పిటిషన్ తీసుకొని వచ్చారు. ఈ పిటిషన్‌ను అత్యవసర జాబితాలో విచారించాలని విజ్ఞప్తి చేశారు. 'గవర్నర్ పదేపదే నేరాలు చేస్తున్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు' అని పిటిషనర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పులకే గవర్నర్ రవి సొంత భాష్యం చెబుతున్నారని విమర్శించారు.

ఈ వివాదం పూర్తి వివరాల ప్రకారం ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తమిళనాడు మాజీ ఉన్నత విద్యాశాఖ మంత్రి కె పొన్ముడిని గత ఏడాది డిసెంబరులో మద్రాస్ హైకోర్టు దోషిగా నిర్ధారించింది. దీంతో పొన్ముడి సభ్యత్వంపై అనర్హత వేటు పడటంతోపాటు, ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించారు.

ఇదే కేసులో ఈ నెల 11న పొన్ముడిని సుప్రీంకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. దీంతో ఆయనపై అనర్హత వేటు తొలగిపోయింది. ఈ నేపథ్యంలో పొన్ముడిని మళ్లీ మంత్రివర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ భావించారు. మంత్రిగా పొన్ముడి చేత ఈ నెల 13, 14 తేదీల్లో ప్రమాణస్వీకారం చేయించాలని గవర్నర్‌కు సిఫార్సు చేశారు. ఈ నెల 14న ఢిల్లీ వెళ్లిన గవర్నర్ ఈ నెల 16న చెన్నైకు తిరిగివచ్చారు. పొన్ముడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ప్రతిపాదనను తిరస్కరిస్తున్నట్టు ఈ నెల 17న ముఖ్యమంత్రికి సమాచారం ఇచ్చారు. దీంతో సోమవారం సుప్రీంకోర్టును తమిళనాడు ప్రభుత్వం ఆశ్రయించింది. ముఖ్యమంత్రి సిఫార్సును తిరస్కరిస్తూ భారత రాజ్యాంగంలోని సెక్షన్ 164(1)ను గవర్నర్ రవి ఉల్లంఘిస్తున్నారని ఆరోపించింది. సుప్రీంకోర్టు తీర్పునే వక్రీకరిస్తున్నారని తెలిపింది. ఇది సుప్రీంకోర్టు ఆదేశాలను అవమానించడమేనని ఆరోపించింది. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన కీలక బిల్లులను ఆమోదించకుండా ఏడాదికి పైగా కాలాన్ని వృథా చేసిన గవర్నర్ రవి తీరును నిరసిస్తూ తమిళనాడు ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

21 స్థానాల్లో డిఎంకె పోటీ

- తమిళనాట 'ఇండియా' ఫోరం సీట్లు ఖరారు

చెన్నై : తమిళనాడులోని అధికార డిఎంకె, మిత్రపక్షాలైన కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలతో లోక్‌సభ సీట్ల సర్దుబాటు పూర్తయింది. డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.సెల్వపెరుంతగై చెన్నైలోని డిఎంకె ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో సోమవారం అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. మొత్తం 40 లోక్‌సభ స్థానాలకుగాను 21 స్థానాల్లో డిఎంకె పోటీ చేస్తుంది. తమిళనాడులో తొమ్మిది లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలో ఉన్న ఒక్క స్థానాన్ని కాంగ్రెస్‌కు కేటాయించింది. సిపిఐ, సిపిఎం, విసికె పార్టీలకు రెండేసి స్థానాల్లో పోటీ చేస్తాయి. మదురై నుంచి సిట్టింగ్ ఎంపి ఎస్ వెంకటేశన్‌ను, దిండిగల్ నుంచి ఆర్. సచిదానందను అభ్యర్థులుగా సిపిఎం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. వైకో నేతృత్వంలోని మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండిఎంకె)కు తిరుచిరాపల్లి నియోజకవర్గాన్ని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్)కు రామనాథపురం స్థానాన్ని డిఎంకె కేటాయించింది.

చెన్నై నార్త్, చెన్నై సౌత్, చెన్నై సెంట్రల్, శ్రీపెరంబుదూర్, అరక్కోణం, కాంచీపురం (ఎస్‌సి), తిరువణ్ణామలై, వెల్లూరు, ధర్మపురి, కళ్లకురిచి, సేలం, పొల్లాచ్చి, నీలగిరి (ఎస్‌సి), కోయంబత్తూరు, తేని, ఆరణి, పెరంబలూరు, ఈరోడ్, తంజావూరు, తెన్కాశి (ఎస్‌సి), తూత్తుకుడి లోక్‌సభ స్థానాల్లో డిఎంకె పోటీ చేయనున్నది. తిరువళ్లూరు (ఎస్‌సి), కృష్ణగిరి, కరూర్, కడలూరు, మయిలాడుతుర్తై, శివగంగ, విరుదునగర్, కన్యాకుమారి, తిరునెల్వేలి, పుదుచ్చేరి స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయనున్నది. విడుతలై చిరుతైగల్ కచ్చి (విసికె) పార్టీకి చిదంబరం (ఎస్‌సి), విల్లుపురం (ఎస్‌సి) స్థానాలు, సిపిఎంకు మదురై, దిండిగల్ సీట్లు, సిపిఐకు తిరుప్పూర్, నాగపట్టణం (ఎస్‌సి) స్థానాలు ఖరారయ్యాయి. తిరుచిరాపల్లి సీటు నుంచి ఎండిఎంకె, నమక్కల్ స్థానం నుంచి కొంగునాడు మక్కల్ దేశీయ కచ్ (కెఎండికె), రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పోటీ చేయనున్నాయి. ప్రముఖ నటుడు కమల్ హాసన్‌కు చెందిన మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ డిఎంకె నేతృత్వంలోని కూటమికి మద్దతు ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆ పార్టీ స్పష్టం చేసింది.

కోల్‌కతాలో కుప్పకూలిన భవనం

- ఎనిమిది మంది మృతి : 18 మందికి తీవ్ర గాయాలు

కోల్‌కత్తా : నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనం కూలిపోవడంతో ఎనిమిదిమంది మరణించిన సంఘటన కోల్‌కత్తాలోని గార్డెన్ రీచ్ ప్రాంతంలో జరిగింది. ఈ ప్రమాదంలో మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. కూలిపోయిన భవనం సమీపంలోని గుడిసెలపై పడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగిందని, మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారని స్థానికులు తెలిపారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించాయి. ప్రమాద ప్రాంతాన్ని సోమవారం ఉదయం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సందర్శించారు. సహాయక కార్యక్రమాలను పరిశీలించారు. మృతులకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షలు, గాయపడిన వారికి లక్ష రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదానికి ప్రభుత్వం, అధికారులే బాధ్యత వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.

బాధితుల్ని పరామర్శించిన సిపిఎం

కోల్‌కత్తాలో నిర్మాణంలో ఉన్న భవనం కూలి ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సలీం, ఇతర నాయకులు ఈ బృందంలో ఉన్నారు. అక్రమ నిర్మాణాలు పెరగడం వలనే ఈ ప్రమాదం సంభవించిందని సిపిఎం నాయకులు ఈ సందర్భంగా ఆరోపించారు. అలాగే ప్రమాదం జరిగి 12 గంటలు దాటినా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం లేదని విమర్శించారు. సమీప ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్ని కూడా సిపిఎం బృందం పరామర్శించింది. అండగా ఉంటామని ధైర్యం చెప్పింది.

ఇడి సమన్లను దాటవేసిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమన్లను దాటవేశారు. ఢిల్లీ జలబోర్డులో అవతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆదివారం ఇడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సమన్లు చట్టవిరుద్ధమని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేజ్రీవాల్ లక్ష్యంగా చేసుకునేందుకు ఇడిని వినియోగిస్తోందని ఆప్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై నమోదైన రెండో కేసు ఇది కావడం గమనార్హం.

సత్యేందర్ జైన్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

లిక్కర్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌పై అభియోగాల రద్దు, బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఆయనను వెంటనే లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. సత్యేందర్ జైన్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు వాదనలు విన్న అనంతరం కోర్టు జనవరి 17న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా తీర్పు వెల్లడించిన కోర్టు సత్యేందర్ జైన్ వెంటనే లొంగిపోవాలని ఆదేశించింది.

ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్‌ను 2022 మే 30న ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. జైన్‌కు సంబంధం ఉన్న నాలుగు కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేశారని ఇడి ఆరోపించింది. 2023 డిసెంబర్ 14న సత్యేందర్ జైన్‌కు వైద్యపరమైన కారణాలతో మంజూరైన మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు జనవరి 8 వరకు పొడిగించింది.

షిఫా ఆస్పత్రిపై ఇజ్రాయిల్ కాల్పులు

- 80 మంది అదుపులోకి

గాజా : గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున గాజాస్ట్రిప్‌లోని అతిపెద్ద ఆస్పత్రి షిఫాపై ఇజ్రాయిల్ దళాలు దాడికి దిగాయి. హమాస్ మిలిటెంట్లు అక్కడ ఉన్నారని, కాంపౌండ్ లోపల నుండి కాల్పులు చేపట్టారని ఆరోపించాయి. ఆస్పత్రిలోని కొన్ని భవనాలపై సైన్యం "నిర్దిష్టమైన ఆపరేషన్" ప్రారంభించిందని, ఇక్కడ కొందరు హమాస్ మిలిటెంట్లు ఉన్నారని ఇజ్రాయిల్ చీఫ్ మిలటరీ ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. తమ బలగాలు సుమారు 80 మందిని అదుపులోకి తీసుకున్నాయని అన్నారు.

రోగులకు ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహించే భవనంపై కాల్పులు : గాజా ఆరోగ్య శాఖ

రోగులకు ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహించే భవనంపై ఇజ్రాయిల్ సైన్యం కాల్పులు జరుపుతోందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆస్పత్రి గేటు వద్ద పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని పేర్కొంది. రోగులు, వైద్య సిబ్బంది, నిరాశ్రయులు సహా సుమారు 30,000 మంది ఈ ఆస్పత్రిలో ఆశ్రయం పొందుతున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

గాజాపై ఇజ్రాయిల్ దాడులతో సుమారు 31,645 మంది పాలస్తీనియన్లు మరణించగా, 73,676 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఇజ్రాయిల్ అదుపులో సుమారు 10,000 మంది పాలస్తీనియన్లు ఉన్నట్లు స్వచ్ఛంద సంస్థలు అంచనా వేస్తున్నాయి.

ఆఫ్ఘన్‌పై పాక్ వైమానిక దాడులు

- 8 మంది దుర్మరణం

కాబూల్ : ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో వేర్వేరు ప్రాంతాల్లో ఎనిమిదిమంది ప్రాణాలు కోల్పోయారు. పౌర నివాసాలే లక్ష్యంగా పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడిందని ఆఫ్ఘనిస్థాన్ అధికార ప్రతినిధి జబివుల్లా ముజాహిద్ తెలిపారు. పాకిస్థాన్ వైమానిక దాడుల్లో పక్తికా ప్రావిన్స్‌లోని ఆరుగురు దుర్మరణం పాలయ్యారని చెప్పారు. వారిలో ముగ్గురు చిన్నారులు, ముగ్గురు మహిళలు ఉన్నారని ముజాహిద్ తెలిపారు. ఖోస్ట్ ప్రావిన్స్‌లో పాకిస్థాన్ వైమానిక దాడులతో కుప్పకూలిన భవన శిథిలాల కింద చిక్కుకుని మరో ఇద్దరు మహిళలు మరణించారని చెప్పారు. ఈ దాడులను ఇస్లామిక్ ఎమిరేట్స్ ఆఫ్ అఫ్గానిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆదివారం అర్ధరాత్రి 3 గంటల సమయంలో ఈ వైమానిక దాడులు జరిగాయి. ఇటీవల ఆఫ్ఘనిస్థాన్ టెర్రరిస్టుల దాడుల నేపథ్యంలో పాకిస్థాన్ ఈ దాడులకు పాల్పడింది.

కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల అనర్హతపై స్టే ఇవ్వం

- స్పష్టం చేసిన సుప్రీం

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఆరుగురు కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల అనర్హత వేటు ఉత్తర్వులపై స్టే విధించేందుకు సోమవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇటీవల నిర్వహించిన రాజ్యసభ ఎన్నికల్లో ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో అనర్హత వేటుకి గురైన సంగతి తెలిసిందే. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పఠానియా కార్యాలయానికి నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై నాలుగువారాల్లోగా స్పందించాలని కోరింది. వారి పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉన్నందున, రెబల్ ఎమ్మెల్యేలు ఓటు వేయడానికి లేదా అసెంబ్లీ కార్యకలాపాల్లో పాల్గొనడానికి అనుమతిలేదని తెలిపింది. ఖాళీగా ప్రకటించిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికల కోసం ఇసి నోటిఫై చేయడాన్ని పెండింగ్‌లో ఉంచాలా? వద్దా? అన్నది పరిశీలిస్తామని ధర్మాసనం వెల్లడించింది. రెబల్ ఎమ్మెల్యేలు వారం రోజుల్లోగా తమ వాదనలు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను మే 6కు వాయిదా వేసింది.

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 20.03.2024, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియుచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos : GUNTUR (GNR) - 2052022, 2060424.

For more details, please contact : Mr. PRAVEEN NAIK - 9346463522

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

HDFC BANK We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్ ఆఫీసు: 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం)
ఏదైతే, క్రింది సంతకందారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ దీని రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ సేనాపతి బాపట్ మార్గ్, లొయర్ ప్యారెల్ (డబ్ల్యు), ముంబయి-400013, దీని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.7-169, రాబర్ట్‌సన్ పేట, మచిలీపట్నం, క్రిష్ణ జిల్లా-521001 ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు/ప్రచురణ స్వీకరణ తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తం **రూ.33,80,468.72 (రూపాయలు ముప్పైమూడు లక్షల ఎనభైవేల నాలుగువందల అరవైఎనిమిది & డెబ్బైరెండు పైసలు మాత్రమే)**, తదుపరి వడ్డీ మరియు **29.12.2023** నుండి చార్జీలు, ఖర్చులు డిఫాల్ట్ చెందిన విషయంలో పెనాల్ వడ్డీతో తిరిగిచెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు: **1) శ్రీ సుదర్శన రావు అరిగా,** (దరఖాస్తుదారు) తండ్రి నాంచారయ్య, డోర్ నెం.2-24, టి.కొత్తపాలెం, నాగాయలంక, కృష్ణా జిల్లా 520008. **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం 101, రోడ్ నెం.16, శ్రీ వెన్నెల హైట్స్, భారతి నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా. **2) శ్రీమతి సార ప్రసన్న అరిగా,** (సహ-దరఖాస్తుదారు) భర్త అరిగా సుదర్శన రావు, డోర్ నెం.2-24, టి.కొత్తపాలెం, నాగాయలంక, కృష్ణా జిల్లా 520008.**ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం 101, రోడ్ నెం-16, శ్రీ వెన్నెల హైట్స్, భారతి నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా. **3) శ్రీ రాజేష్ నాదెళ్ల,** (హామీదారు) తండ్రి పిచ్చయ్య, టి.కొత్తపాలెం, నాగాయలంక, కృష్ణా జిల్లావారిని కోరుతూ తేది.22.09.2023నాటి డిమాండ్ నోటీసు& తేది.29.12.2023 నాటి ప్రచురణను జారీచేయబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్‌లోని రూల్9తో చదువగల సదరు ఆర్డినెన్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని **15-03-2024**న స్వాధీనం చేసుకొన్నారు.
ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానికాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారికి **19.09.2023** నాటికి **రూ.33,80,468.72 (రూపాయలు ముప్పైమూడు లక్షల ఎనభైవేల నాలుగువందల అరవైఎనిమిది & డెబ్బైరెండు పైసలు మాత్రమే)** మరియు దానిపై ఖర్చులు వడ్డీనిచెల్లించుటకు లోబడి ఉంటుంది.

ఆస్తి యొక్క షెడ్యూలు:
ఐటం నెం.1): అరిగా సార ప్రసన్న వారిపేరునగల క్రిష్ణ జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రీ, కంకిపాడు మండలం, జగన్నాథపురం గ్రామం వద్దగల డోర్ నెం.1-54 దగ్గర ఖాళీస్థలం, ఆర్ఎస్ నెం.80 లోని ఫ్లాట్ నెం.297లోగల 335చ.గ.ల విస్తీర్ణం. దిగువ సరిహద్దులు: **తూర్పు:** 33అ.ల వెడల్పురోడ్డు, **దక్షిణం:**ఫ్లాట్ నెం.296, **పడమర:** ఫ్లాట్ నెం.291& ఫ్లాట్ నెం.292, **ఉత్తరం:** 33అ.ల వెడల్పు రోడ్డు.

తేది: 18-03-2024 — అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్ ఆఫీసు: 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం)
ఏదైతే, క్రింది సంతకందారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ దీని రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ సేనాపతి బాపట్ మార్గ్, లొయర్ ప్యారెల్ (డబ్ల్యు), ముంబయి-400013, దీని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.17-1-48, గన్నబత్తులవారి స్ట్రీట్, పోలీస్ బొమ్మ సెంటర్, భీమవరం-534201, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం,2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు/ప్రచురణ స్వీకరణ తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తం **రూ.34,79,958.27 (రూపాయలు ముప్పైనాలుగు లక్షల డెబ్బైతొమ్మిదివేల తొమ్మిదివందల యాభైఎనిమిది& ఇరవైఏడు పైసలు మాత్రమే)**, తదుపరి వడ్డీ మరియు **29.12.2023** నుండి చార్జీలు, ఖర్చులు డిఫాల్ట్ చెందిన విషయంలో పెనాల్ వడ్డీతో తిరిగిచెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు: **1) శ్రీ రమేష్‌నాగిడి,** (దరఖాస్తుదారు) తండ్రి నాగేశ్వరరావు, ఇ.నెం.1-72, పల్లెపాలెం, లక్ష్మీపురం గ్రామం, కృతివెన్ను మండలం, కృష్ణా జిల్లా 521324. **2) శ్రీమతి విజయలక్ష్మి నాగిడి,** (సహ-దరఖాస్తుదారు) భర్త నాగేశ్వరరావు, ఇ.నెం.1-72, పల్లెపాలెం, లక్ష్మీపురం గ్రామం, కృతివెన్ను మండలం, కృష్ణా జిల్లా 521324. **3) శ్రీ రామ స్వామి మోకా,** (హామీదారు) తండ్రి తాతయ్య, ఇ.నెం.2-9, పల్లెపాలెం, లక్ష్మీపురం గ్రామం, కృతివెన్ను మండలం, కృష్ణా జిల్లా 521324 వారిని కోరుతూ తేది.26.09.2023నాటి డిమాండ్ నోటీసు& తేది.29.12.2023 నాటి ప్రచురణను జారీచేయబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానికానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్‌లోని రూల్9తో చదువగల సదరు ఆర్డినెన్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని **14-03-2024**న స్వాధీనం చేసుకొన్నారు.
ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానికాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారికి **23.09.2023** నాటికి **రూ.34,79,958.27 (రూపాయలు ముప్పైనాలుగు లక్షల డెబ్బైతొమ్మిదివేల తొమ్మిదివందల యాభైఎనిమిది& ఇరవైఏడు పైసలు మాత్రమే)**మరియు దానిపై ఖర్చులు వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ఆస్తి యొక్క షెడ్యూలు:
నాగిడి రమేష్‌కు చెందిన ఆస్తి-డాక్యుమెంట్ నెం.747/2016
ఐటం నెం.1): క్రిష్ణ జిల్లా, కృతివెన్ను మండలం, పల్లెపాలెం హెచ్/ఓ లక్ష్మీపురం యొకక ఆర్.ఎస్.నెం.417లోని డోర్ నెం.1-73 గల దానిలో టైల్డ్ ఇంటి సైట్ యొక్క 314.6చ.గ.ల విస్తీర్ణం. దిగువ సరిహద్దులతో: **తూర్పు:** మోక తాతయ్య సైటు, **దక్షిణం:** సిమెంట్ రోడ్డు, **పడమర:** పార్టిషన్ డీడ్ యొక్క 'ఏ' షెడ్యూల్ లోని సైటు, **ఉత్తరం:** మెయిన్ రోడ్డు.
ఐటం నెం.2): క్రిష్ణ జిల్లా, కృతివెన్ను మండలం, పల్లెపాలెం హెచ్/ఓ లక్ష్మీపురం యొకక ఆర్.ఎస్.నెం.442లోని డోర్ నెం.5-9 గల దానిలో బిల్డింగ్ సైట్ యొక్క 193.6చ.గ.ల విస్తీర్ణం. దిగువ సరిహద్దులతో: **తూర్పు:** లేన్ వే, **దక్షిణం:** మెయిన్ రోడ్డు, **పడమర:** కొల్లాటి వీర్రాజు& ఇతరుల సైటు, **ఉత్తరం:** కొల్లాటి సూర్యనారాయణ & ఇతరుల సైటు.

తేది: 18-03-2024 — అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ
(రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)

Rc.G1A/1670/2021 — O/o కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, తేదీ : 06.03.2024

బహిరంగ ప్రకటన

భూ యజమానులు/అక్కడ ఆసక్తి ఉన్న వ్యక్తుల కోసం జాతీయ రహదారి నిర్మాణం కోసం భూమిని స్వాధీనం చేసుకోవడం మరియు పరిహారం మొత్తాన్ని చెల్లించడం కోసం అవార్డును ప్రకటించడం.

ఖమ్మం నుండి విజయవాడ సెక్షన్- NH-163G ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామంలోని R.S.No.7/2B మొదలైన వాటిలో 134738.47 చదరపు మీటర్ల విస్తీర్ణం కోసం గెజిట్ ఆఫ్ ఇండియా సంచిక S.O.No.3180(E), తేదీ: 09.08.2021 లో ప్రచురించబడిన NH చట్టం, 1956లోని సెక్షన్ 3A కింద జారీ చేయబడిన నోటిఫికేషన్‌కు విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామం భూ యజమానులు/ఆసక్తి గల వ్యక్తులు ఆహ్వానించబడ్డారు. తదనుగుణంగా, NH చట్టం యొక్క U/s 3D(1) క్రింద నోటిఫికేషన్ ను గెజిట్ ఆఫ్ ఇండియా సంచిక S.O.No.3683(E) తేదీ 04.08.2022 ద్వారా జారీ చేయబడినది మరియు కింది వార్తాపత్రికలలో ప్రచురించబడింది:

క్రమ సంఖ్య	నోటిఫికేషన్	పచురించబడిన వార్తాపత్రికల పేర్లు	వార్తా పత్రికల తేదీ
1	సెక్షన్ 3A	ఆంధ్ర జ్యోతి, ది హిందూ	18.08.2021
2	సెక్షన్ 3G	ది హిందూ ఆంధ్ర జ్యోతి,	19.03.2023 21.03.2023

ఎన్‌టిఆర్ జిల్లా లోని విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామంలోని పేర్కొన్న భూమికి సంబంధించి కాంపిటెంట్ అథారిటీ (LA.) & జాయింట్ కలెక్టర్, NTR జిల్లా, విజయవాడ, అవార్డు నం.16/2023, తేదీ: 15.12.2023 ను NH చట్టం, 1956 సెక్షన్ 3G కింద జారీ చేసినట్లు తెలియచేయడమైనది.
భూసేకరణ ఏజెన్సీ (MORTH/NHAI/NHIDCL) కింద సంతకం చేసిన వారి వద్ద అవసరమైన పరిహారం మొత్తాన్ని ఉంచింది. NH చట్టం 1956 సెక్షన్ 3E ప్రకారం సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి.
తదనుగుణంగా, సంబంధిత భూయజమానులందరికీ/ఆసక్తిగల వ్యక్తులందరికీ ఈ అదనపు పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయబడింది/ప్రకటించబడింది ఏమనగా పరిహారం మొత్తం భూయజమానులందరికీ అందించబడుతుంది. ఇంకా, ఇది గమనించవచ్చు:
1. తమ బ్యాంక్ ఖాతా వివరాలను ఇప్పటికే సమర్పించినటువంటి భూ యజమానులందరికీ సంబంధించి పరిహారం మొత్తం భూమిరాశి పోర్టల్ ద్వారా వారి సంబంధిత బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతో ది.
2. తమ బ్యాంకు ఖాతాల వివరాలను సమర్పించని భూ యజమానులు, క్రింద సంతకం చేసిన వారి కార్యాలయంలో వెంటనే వివరాలు అందించి అలా చేయవచ్చు మరియు అటువంటి బ్యాంకు ఖాతా వివరాలు అందిన వారంలోపు మొత్తం వారి ఖాతాలకు జమ చేయబడుతుంది:
3. పరిహారం మొత్తాన్ని స్వీకరంచడానికి అర్హులైన ఇతర హక్కుదారులందరూ 60 రోజుల వ్యవధిలో ఏదైనా పని దినం ఉదయం 10.30 నుండి సాయంత్రం 5:00 గంటల మధ్య భూమిపై హక్కును రుజువు చేయవచ్చు.

ఈ అదనపు పబ్లిక్ నోటీసు ద్వారా పరిహారం మొత్తాన్ని నిర్ణయించి, సంబంధిత భూ యజమానులు/అందులో ఆసక్తి ఉన్న వ్యక్తులకు టెండర్ చేసినందున, పరిహారం మొత్తాన్ని సేకరించడంలో విఫలమైతే వారి ఖాతాకు జమ అవుతుందని మరియు ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి అరవై రోజుల వ్యవధి ముగిసిన తర్వాత మొత్తం చెల్లించినట్లు పరిగణించబడుతుంది అని గమనించాలి.
భూమి యజమానులు / దానిపై ఆసక్తి ఉన్న వ్యక్తులు దిగువ సంతకం చేసిన వారికి సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి అప్పగించాలని పిలువబడతారు , లేని పక్షంలో 60 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత పోలీసు సహాయంతో సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకుంటారు.

జి కాంపిటెంట్ అథారిట (L.A)
జాయింట్ కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ

BUILDING A NATION , NOT JUST ROADS

MOTILAL OSWAL HOME LOANS
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
సిఐఎన్ నంబర్ : U65923MH2013PLC248741
కార్పొరేట్ కార్యాలయం : మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్డు, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025. ఇ మెయిల్ : hfquery@motilaloswal.com
శాఖా కార్యాలయం : సరోజని దేవి కాంప్లెక్స్, 2వ అంతస్తు, సి.నం.7-24-2, 7-24-3 మరియు 7-24-4, డో.నం.7-24-3/బి, టి నగర్, రెప్కో బ్యాంక్ పైన, రాజమహేంద్రవరం-533101, ఆంధ్రప్రదేశ్. సంప్రదించాల్సిన నం.: బొప్పూరి నాగరాజు- 7304997399 మరియు పివిఆర్ సుబ్రమణ్యం-9372705039

ఇ-వేలం కం విక్రయం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 నియమాలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తు(ల) అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం విక్రయ నోటీసు
సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులు ఏవైతే, మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది) యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)/ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిని రియలైజేషన్ తేదీ వరకు ఇందు దిగువ పేర్కొన్న బకాయిలు మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలను రికవరీచేయుట కొరకు, ఇందు దిగువ పేర్కొన్న తేదీ మరియు సమయంన **"ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర, ధరావత్తు (ఇఎండి) మరియు ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేది ఇందు దిగువ కూడా పేర్కొనబడినవి:

రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ లోన్ ఎకౌంట్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ	రిజర్వు ధర, ఇఎమ్‌డి మరియు ఇఎమ్‌డి సమర్పణకు చివరి తేది	ఇ-వేలం తేది మరియు సమయం
ఎల్ఎఎన్ : **LXGUN00117-180056722** శాఖ : గుంటూరు రుణగ్రహీత : ఆనందరావు తిరుపతయ్య గేర, సహ రుణగ్రహీత : గేర వెంకటేశ్వర్లు తిరుపతయ్య	**20.04.2021 / రూ.6,68,975/-** (ఆరు లక్షల అరవై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)	డో.నం.509, నల్లపాడు, మూల్యాంకనం నం.251, డో.నం.6-68, ఎస్.సి.కాలనీ, బోరింగ్ పంపు రోడ్డు, తురకపాలెం, గుంటూరు రూరల్ మండలం, మేడికొండూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522438.	రిజర్వు ధర: రూ.7,00,000/- (ఏడు లక్షల రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి : రూ.70,000/- (డెబ్బై వేల రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి డిపాజిట్ చివరి తేది : 07-04-2024	తేది : 08-04-2024, సమయం: ఉ.11.30 గం. నుండి 12.00 గం. (ప్రతిసారి 5 నిమిషముల అపరిమిత పొడిగింపులతో)
ఎల్ఎఎన్ : **LXVIJ00117 -180051794** శాఖ : విజయవాడ రుణగ్రహీత : ప్రసన్న కుమారి రఘు తెలగతోటి, సహ రుణగ్రహీత : రఘు సుబ్బారావు తెలగతోటి	**22.03.2021 కొరకు రూ.23,85,585/-** (ఇరవై మూడు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)	ఎస్‌వై.నం.124, వార్డు నం.13, ధరణికోట గ్రామ పంచాయతీ, అమరావతి మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522020	రిజర్వు ధర : రూ.31,00,000/- (ముప్పై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి : రూ.3,10,000/- (మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే) ఇఎమ్‌డి డిపాజిట్ చివరి తేది : 07-04-2024	తేది : 08-04-2024, సమయం: ఉ.12.00 గం. నుండి 12.30 గం. (ప్రతిసారి 5 నిమిషముల అపరిమిత పొడిగింపులతో)

ఇ-వేలం షరతులు మరియు నియమాలు :
1. వేలం బిడ్ పత్రం యొక్క తదుపరి నియమాలు మరియు షరతుల ప్రకారం మరియు దానిలో ప్రవేశపెట్టిన విధానం ప్రకారం నిర్వహించబడుతుంది. బిడ్డరుదారులు బిడ్ పత్రాలు, ఇ-వేలంలో పెట్టబడు సెక్యూర్డ్ అసెట్ వివరాలు మరియు బిడ్‌ఫారం ఆన్‌లైన్ దాఖలు కొరకు మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఆస్పైయిర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్), వెబ్ సైట్ : www.motilaloswalhfl.com ను సందర్శించగలరు. మరియు మా సేల్స్ అండ్ మార్కెటింగ్ మరియు ఇ వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://auctions.inventon.in ద్వారా వెళ్లవచ్చు.
ప్రదేశం: విజయవాడ
తేది: 19.03.2024
సం/- అధీకృత అధికారి, (మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)
*అనువాదంలో వ్యత్యాసం ఉన్నట్లయితే, ఇంగ్లీష్ వర్షన్‌ను పరిగణించగలరు.

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 20.03.2024, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియుచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos: KHAMMAM (KHM)- 2048857, 2015089, 1997748, 2053982, 2034742, 2052156, 2053667, 2035863, 2049955, 1996284, 2013279, 2050962, 2052038, 2054126, 2036147, 2061455, 2011207, 2020166.

For more details, please contact : Mr. PRAVEEN NAIK - 9346463522

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

HDFC BANK We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచ్ ఆఫీసు: 50-96-5, ప్లాట్ నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం)
ఏదైతే, క్రింది సంతకందారు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** దీని రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ సేనాపతి బాపట్ మార్గ్, లొయర్ ప్యారెల్ (డబ్ల్యు), ముంబయి-400013, దీని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.7-169, రాబర్ట్‌సన్ పేట, మచిలీపట్నం, క్రిష్ణ జిల్లా-521001 ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం,2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు/ప్రచురణ స్వీకరణ తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తం **రూ.25,77,326.31 (రూపాయలు ఇరవైఐదు లక్షల డెబ్బైఏడువేల మూడువందల ఇరవైఆరు& ముప్పైఒకపైసలు మాత్రమే)**, తదుపరి వడ్డీ మరియు **29.12.2023** నుండి చార్జీలు, ఖర్చులు డిఫాల్ట్ చెందిన విషయంలో పెనాల్ వడ్డీతో తిరిగిచెల్లించమని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు: **1) శ్రీ భాస్కరరావు బడుగు, (దరఖాస్తుదారు) తండ్రి పిచ్చయ్య,** డోర్ నెం.2-110, జెడ్‌పిహెచ్ స్కూల్ దగ్గర, శ్రీహరిపురం, ముదినేపల్లి, సింగరాయపాలెం, కృష్ణా జిల్లా 521329. **2) శ్రీమతి జయ లక్ష్మి (దరఖాస్తుదారు) భర్త పిచ్చయ్య,** డోర్ నెం.2-110, జెడ్‌పిహెచ్ స్కూల్ దగ్గర, శ్రీహరిపురం, ముదినేపల్లి, సింగరాయపాలెం, కృష్ణా జిల్లా 521329. **3) శ్రీ రామకృష్ణ బడుగు,** (హామీదారు) తండ్రి కాసులు, డోర్ నెం.2-110, జెడ్‌పిహెచ్ స్కూల్ దగ్గర, శ్రీహరిపురం, ముదినేపల్లి, సింగరాయపాలెం, కృష్ణా జిల్లా 521329 వారిని కోరుతూ తేది.26.09.2023నాటి డిమాండ్ నోటీసు& తేది.29.12.2023 నాటి ప్రచురణను జారీచేయబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరురూల్‌లోని రూల్9తో చదువగల సదరు ఆర్డినెన్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని **14-03-2024**న స్వాధీనం చేసుకొన్నారు.
ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానికాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారికి **23.09.2023** నాటికి **రూ.25,77,326.31 (రూపాయలు ఇరవైఐదు లక్షల డెబ్బైఏడువేల మూడువందల ఇరవైఆరు& ముప్పైఒకపైసలు మాత్రమే)**మరియు దానిపై ఖర్చులు వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ఆస్తి యొక్క షెడ్యూలు:
ఐటం నెం.1): బడుగు భాస్కరరావు వారిపేరునగల క్రిష్ణ జిల్లా, బంటుమిల్లి సబ్-రిజిస్ట్రీ, బంటుమిల్లి మండలం, పెదటుమ్మిడి గ్రామం వద్దగల ఆర్.ఎస్ నెం.651/3లోనిగల ఖాళీ ఇంటి స్థలం, ఎక 0.05 సెంట్లు/ 242చ.గ.ల విస్తీర్ణం. దిగువ సరిహద్దులు: **తూర్పు:** గాదే క్రిష్ణ సైటు, **దక్షిణం:** గురాల్ల రాము సైటు, **పడమర:** రాజావీధి, **ఉత్తరం:** టామ్ సైటు.

తేది: 18-03-2024 — అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచి చిరునామా: 7-2-41/బి, గ్రౌండ్ ఫ్లోర్, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201.
ఫోన్: 08644-225838, 9731451228.
Email: tenali@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

స్వాధీనత ప్రకటన
రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ సదరు నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటిసులో పేర్కొనబడిన బకాయి **రూ.11,38,916/-**(అక్షరాల పదకొండు లక్షల ముప్పై ఎనిమిది వేల తొమ్మిది వందల పదహారు రూపాయలు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపువరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు **1) శ్రీమతి షేక్ బీబీ (రుణగ్రహీత),** భర్త: షేక్ హసన్, **2) శ్రీమతి షేక్ తేజా భాను (సహ-రుణగ్రహీత),** తండ్రి: షేక్ హసన్ (హమీదారు), **3) షేక్ అబ్దుల్లా,** తండ్రి: మస్తాన్ వలీ, వారిని కోరుతూ ది. **02-01-2024** తేదిన డిమాండ్ నోటిసు జారీచేశారు.
రుణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.12-03-2024**న దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనత తీసుకున్నారు.
ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుములముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్థితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్థికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా బకాయి మరియు దానిపై వడ్డీ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు:
గుంటూరు జిల్లా, కొల్లిపర, దావులూరు గ్రామం, డి.నెం.380/1ఏ, 1వ బ్లాక్, డోర్ నెం. 1-83 లో 153 చ.అ.ల స్థలంలో ఉన్న మొత్తం భూమి మరియు ఆర్.సి.సి నివాస భవనం ఈ దిగువ హద్దుల్లో **తూర్పు**: పంచాయతీ బజార్, **దక్షిణం**: ముక్కామల వెంకట వీర లక్ష్మీ రామచంద్ర వర ప్రసాద్ గారి స్థలం, **పడమర**: కొలగాని కోమల కు చెందిన స్థలం, **ఉత్తరం**: కొలగాని కోమల కు చెందిన స్థలం.

తేది : 18-03-2024
స్థలము : తెనాలి
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ
(రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం)

Rc.G1A/1672/2021 — O/o కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, తేదీ : 15.03.2024

బహిరంగ ప్రకటన

భూ యజమానులు/అక్కడ ఆసక్తి ఉన్న వ్యక్తుల కోసం జాతీయ రహదారి నిర్మాణం కోసం భూమిని స్వాధీనం చేసుకోవడం మరియు పరిహారం మొత్తాన్ని చెల్లించడం కోసం అవార్డును ప్రకటించడం.

ఖమ్మం నుండి విజయవాడ సెక్షన్-NH-16 3G ఎన్టీఆర్ జిల్లా జి. కొండూరు మండలం పెత్రంపాడు గ్రామంలోని R.S.No.5/1B2 మొదలైన వాటిలో 62482 చదరపు మీటర్ల విస్తీర్ణం కోసం గెజిట్ ఆఫ్ ఇండియా సంచిక S.O.No.3180(E), తేదీ: 09.08.2021 లో ప్రచురించబడిన NH చట్టం, 1956లోని సెక్షన్ 3A కింద జారీ చేయబడిన నోటిఫికేషన్‌కు జి. కొండూరు మండలం పెత్రంపాడు గ్రామం భూ యజమానులు/ఆసక్తి గల వ్యక్తులు ఆహ్వానించబడ్డారు. తదనుగుణంగా, NH చట్టం యొక్క U/s 3D (1) క్రింద నోటిఫికేషన్ ను గెజిట్ ఆఫ్ ఇండియా సంచిక S.O.3683(E) తేదీ 04.08.2022 ద్వారా జారీ చేయబడినది మరియు కింది వార్తాపత్రికలలో ప్రచురించబడింది:

క్ర. సం.	నోటిఫికేషన్	ప్రచురించబడిన వార్తాపత్రికల పేర్లు	వార్తాపత్రిక తేదీ.
1	సెక్షన్ 3A	ఆంధ్ర జ్యోతి, ది హిందూ	18.08.2021
2	సెక్షన్ 3G	ది హిందూ, ఆంధ్ర జ్యోతి	23.06.2023

ఎన్‌టిఆర్ జిల్లా లోని జి. కొండూరు మండలం పెత్రంపాడు గ్రామంలోని పేర్కొన్న భూమికి సంబంధించి కాంపిటెంట్ అథారిటీ (LA.) & జాయింట్ కలెక్టర్, NTR జిల్లా, విజయవాడ, అవార్డు నం.12/2023, తేదీ: 16.11.2023 ను NH చట్టం, 1956 సెక్షన్ 3G కింద జారీ చేసినట్లు తెలియచేయడమైనది.
భూసేకరణ ఏజెన్సీ (MORTH/NHAI/NHIDCL) కింద సంతకం చేసిన వారి వద్ద అవసరమైన పరిహారం మొత్తాన్ని ఉంచింది. NH చట్టం 1956 సెక్షన్ 3E ప్రకారం సంబంధిత భూ యజమానులకు/ఆసక్తిగల వ్యక్తులకు నోటీసులు కూడా జారీ చేయబడ్డాయి.
తదనుగుణంగా, సంబంధిత భూయజమానులందరికీ/ఆసక్తిగల వ్యక్తులందరికీ ఈ అదనపు పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయబడింది/ప్రకటించబడింది ఏమనగా పరిహారం మొత్తం భూయజమానులందరికీ అందించబడుతుంది. ఇంకా, ఇది గమనించవచ్చు:
1. తమ బ్యాంక్ ఖాతా వివరాలను ఇప్పటికే సమర్పించినటువంటి భూ యజమానులందరికీ సంబంధించి పరిహారం మొత్తం భూమిరాశి పోర్టల్ ద్వారా వారి సంబంధిత బ్యాంకు ఖాతాలకు జమ చేయబడుతోంది.
2. తమ బ్యాంకు ఖాతాల వివరాలను సమర్పించని భూ యజమానులు, క్రింద సంతకం చేసిన వారి కార్యాలయంలో వెంటనే వివరాలు అందించి అలా చేయవచ్చు మరియు అటువంటి బ్యాంకు ఖాతా వివరాలు అందిన వారంలోపు మొత్తం వారి ఖాతాలకు జమ చేయబడుతుంది:
3. పరిహారం మొత్తాన్ని స్వీకరంచడానికి అర్హులైన ఇతర హక్కుదారులందరూ 60 రోజుల వ్యవధిలో ఏదైనా పని దినం ఉదయం 10.30 నుండి సాయంత్రం 5:00 గంటల మధ్య భూమిపై హక్కును రుజువు చేయవచ్చు.

ఈ అదనపు పబ్లిక్ నోటీసు ద్వారా పరిహారం మొత్తాన్ని నిర్ణయించి, సంబంధిత భూ యజమానులు/అందులో ఆసక్తి ఉన్న వ్యక్తులకు టెండర్ చేసినందున, పరిహారం మొత్తాన్ని సేకరించడంలో విఫలమైతే వారి ఖాతాకు జమ అవుతుందని మరియు ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి అరవై రోజుల వ్యవధి ముగిసిన తర్వాత మొత్తం చెల్లించినట్లు పరిగణించబడుతుంది అని గమనించాలి.
భూమి యజమానులు / దానిపై ఆసక్తి ఉన్న వ్యక్తులు దిగువ సంతకం చేసిన వారికి సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకోవడానికి అప్పగించాలని పిలువబడతారు , లేని పక్షంలో 60 రోజుల వ్యవధి ముగిసిన తర్వాత పోలీసు సహాయంతో సబ్జెక్ట్ భూమిని స్వాధీనం చేసుకుంటారు.

కాంపిటెంట్ అథారిటీ (L.A) &
జాయింట్ కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ

BUILDING A NATION, NOT JUST ROADS





మీ కోసం

నారింజ, నిమ్మ తొక్కలను పడేయకుండా బాగా ఎండనిచ్చి పొడిచేసి ఫేస్‌ప్యాకుల్లో ఉపయోగించొచ్చు.

జీవన సౌరభం

ఎవరే సలహా చెప్పినా శ్రద్ధగా వినాలి. అయితే.. తుది నిర్ణయం మీదే కావాలి.

12లో 3 తీస్తే సున్నా



ఆరోజు ఆదివారం అయినా రుద్ర అలికిడి లేదు. పెద్దమ్మకి ఏమీ ఊసుపోలేదు. సాయంకాలం అయింది. రుద్ర పెద్దమ్మ దగ్గరికి వచ్చాడు.

'ఉదయం నుంచి కనపడలేదు. ఎక్కడికి వెళ్లావురా రుద్రా?' అని అడిగింది పెద్దమ్మ. 'మా అమ్మ చదువుకోవడానికి నారాయణ రావు పంతులు గారి ఇంటికి వెళ్ళమంది. ఇప్పటి దాకా పంతులు గారి ఇంటిదగ్గర చదువుకుని ఇప్పుడే వస్తున్నాను, పెద్దమ్మా' అన్నాడు రుద్ర.

'ఏమేమి నేర్చుకున్నావ్!' అని ఆరా తీసింది పెద్దమ్మ. 'ఏంటో పెద్దమ్మా ఉదయం నుంచి చైత్రం, వైశాఖం, అంటూ తెలుగు నెలల పేర్లు, అశ్వని, భరణి అంటూ నక్షత్రాల పేర్లు వల్లె వేయించారు. ఆఖర్లో పన్నెండు లోంచి మూడు తీసివేస్తే ఎంత? అని అడిగారు పంతులు గారు. నేను తొమ్మిది అని సమాధానం చెప్పాను. కాదు సున్నా అన్నారు. పంతులు గారికి లెక్కలు రావు పెద్దమ్మా' అన్నాడు రుద్ర.

'రుద్ర మాటలు విని ఫక్కున నవ్వింది పెద్దమ్మ'. 'ఎందుకలా నవ్వు తున్నావ్?' అని అడిగాడు రుద్ర. 'నీ ముదర మాటలు వింటే ఎవరికైనా నవ్వొస్తుంది. పన్నెండు లోంచి మూడు తీస్తే సున్నా. పంతులు గారు చెప్పింది నిజమే' అంది పెద్దమ్మ.


'అదెలా!"ఆశ్చర్యంగా అడిగాడు రుద్ర. 'సంవత్సరానికి ఎన్ని నెలలో నీకు తెలుసా?' అని అడిగింది పెద్దమ్మ. 'పన్నెండు' అని ఠక్కున సమాధానమిచ్చాడు. 'వాటిలో ఆషాఢ, శ్రావణ, భాద్రపద మాసాలు అత్యంత కీలకమైనవి' అంది పెద్దమ్మ. 'ఎందుకో చెప్పవా!' అని అడిగాడు రుద్ర.

"మృగశిరలో కురిస్తే ముసలి ఎద్దు రంకె వేస్తుందని' సామెత. రైతులు పొలాలకు ఎరువు వేసి, దుక్కి దున్ని నారు కోసం విత్తనాలు చల్లుతారు. తొలకరి వానతో నారుపుట్టి ఏపుగా పెరుగుతుంది. తరువాత నాట్లు ప్రారంభమవుతాయి. నారుతోపాటు కలుపు కూడా బాగా పెరిగివుంటుంది. పంట బాగా పండాలి అంటే కలుపు తీయాలి. వర్షాలు బాగా పడితే పంట బాగా పండుతుంది. ఈ మూడు నెలల్లో వర్షం పడక పోతే పంట చేతికి రాదు. మనకి తిండి ఉండదు. పన్నెండులో మూడు తియ్యడమంటే ఇదే. వర్షాకాలం ప్రాధాన్యతని ఒక లెక్కలా చెప్పారు మీ నారాయణ రావు పంతులు గారు' అని వివరించింది పెద్దమ్మ.

'ఓహో ఈ లెక్క వెనుక ఇంత అర్థముందా!" అని నోరెళ్ళబెట్టాడు రుద్ర.

- కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

లెక్క చేయండి



పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న పజిల్‌లో కొన్ని అంకెలు ఇచ్చాం. క్లూ ఆధారంగా ఖాళీ గడుల్లో అంకెలను మీరు రాయండి.

నేను గీసిన బొమ్మ



జె.దేవిక,
4వ తరగతి,
ఎం. పి. పి. ఎస్,
వానపాములు
(హెచ్.డబ్ల్యు),
పెదపారుపూడి
మండలం,
కృష్ణా జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సర్కస్ .. కనుమరుగవుతున్న సంస్కృతి

ఫేస్‌బుక్‌లు, ఇన్‌స్టాలు, రీల్స్, షార్ట్స్‌ల కాలంలో ఉన్నాం. వినోదం అంటే ఇంతకు మించి లేదంటారు చాలామంది పెద్దవాళ్లు, చిన్నవాళ్లు. ఇవేమీ లేని కాలంలో టీవీలు కూడా రాని రోజుల్లో ఎన్నో కళారూపాలు ప్రజలను అలరించాయి. వాటిల్లో సర్కస్ ఒకటి. వింతలు, విశేషాలకు అక్కడ కొదవ లేదు. అడవిలో తిరిగే జంతువులను ప్రత్యక్షంగా చూసే అనుభూతి అక్కడ తప్ప మరెక్కడా ఉండదన్నంత థ్రిల్ చేసేది. మనుషులు, జంతువులు తాడు మీద నడవడం, మంటల్లో దుమకడం ... చూసి, ప్రేక్షకులు నోరెళ్లబెట్టేవారు. చక్కని పలుకుల చిలకమ్మ చక్రాల బండిలో ఎంచక్కా షికారు చేస్తుంటే భలే సరదాగా ఉండేది. భీకర శరీరమున్న ఏనుగు చిన్న సైకిల్‌పై భలే కవాతు చేసేది. అడవికి రారాజు సింహం కూర్చోమంటే కూర్చొనేది. లేవమంటే లేచేది. ఇక కోతి విన్యాసాలు సరేసరి. ఎంత చూసినా తనివి తీరని ఆనందం అక్కడ కనిపించేది. ఇదంతా ఒకప్పుడు.. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ పరిస్థితులనే మన కళ్లముందుకు తీసుకొచ్చాడు కర్నాటక విజయపురలో నివసిస్తున్న 'రాజకమల్ సర్కస్' నిర్వాహకుడు రఫిక్ షేక్. 46 ఏళ్ల రఫిక్ షేక్‌కి సర్కస్ ఉపాధినిచ్చే మార్గం కాదు.. తరగని సంపద. కళ్లముందు కనుమరుగవుతున్న సంస్కృతి.

'సర్కస్' ... కొన్ని దశాబ్దాలు భారత్‌ని ఉర్రూతలూగించింది. వినోదం కోసం నడిపే ఈ కార్యక్రమాన్ని చిన్నా, పెద్ద వ్యత్యాసం లేకుండా ప్రతి ఒక్కరూ వీక్షించేవారు. ఆస్వాదించేవారు. అందులో విజయపురతో పెనవేసుకున్న 'రాజ్‌కమల్ సర్కస్' ఒకటి. రఫిక్ తాత నిర్వహణలో మూడు దశాబ్దాల క్రితం ప్రారంభమైంది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో నిత్యం లాభాల బాటలో నడిచేది. 'మా తాత తరువాత ఈ సర్కస్‌ని మా నాన్న కొనసాగించాడు. నా హయాం వచ్చేసరికి ఆదరణ లేదు. దీంతో ఉపాధి కోసం రైల్వే రంగంలోకి వెళ్లాను. ఉద్యోగం చేసుకుంటున్నా ఏదో వెలితి వెంటాడేది. నా కుటుంబాన్ని, నా తరతరాల సంస్కృతిని (సర్కస్‌ని) విడిచిపెట్టాను అన్న బాధ నన్ను స్థిమితంగా ఉండనిచ్చేది కాదు. ఎక్కువకాలం ఉద్యోగం చేయలేకపోయాను. నా మూలాలు వెతుక్కుంటూ ఇక్కడికి వచ్చేశాను. కానీ రానురాను వినోదరంగంలో వచ్చిన అనేక మార్పులు మమ్మల్ని రోడ్డున పడేశాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సర్కస్ కంపెనీని చంపేశారు' అంటూ ఆవేదనగా చెబుతున్నారు రఫిక్.

ప్రస్తుతం రాజ్ కమల్ సర్కస్' కంపెనీలో చిన్నాపెద్దా అంతా కలసి 90 మంది ఉన్నారు. వారంతా ఒకే కుటుంబంలా మెలగుతారు. అక్కడే ఉంటారు. పడుకుంటారు. తింటారు. 'ఇక్కడ పనిచేస్తున్న వారంతా నా బంధువులుగా భావిస్తాను. ఎప్పుడూ వారిని కార్మికులుగా చూడలేదు. మా బంధం చాలా కాలంగా ఇలాగే ఉంది. నెలల తరబడి కలిసే వుండడం వల్ల ఈ అనుబంధం ఏర్పడింది. పండుగొచ్చినా, పబ్బమొచ్చినా, బాధ వచ్చినా, సంతోషం కలిగినా అందరం కలిసే చేసుకుంటాం' అని రఫిక్ చెబుతున్నప్పుడు ఆయన కళ్లల్లో మెరుపు కనిపించింది.



30 ఏళ్ల అనుబంధం

56 ఏళ్ల సురేష్ కేరళ నుండి కంపెనీకి వచ్చి 30 ఏళ్లు పైబడింది. 'సర్కస్' నాకు అన్నీ ఇచ్చింది. నేనెప్పుడూ దీన్ని వదిలిపెట్టాలని అనుకోలేదు. నాకు ఓపిక ఉన్నంత వరకు నేను ఇక్కడే ఉంటాను' అంటూ వృత్తి పట్ల ఎంతో అంకితభావంతో చెబుతున్నాడు సురేష్.

మణిపూర్ వాసి..

మణిపూర్‌కి చెందిన 28 ఏళ్ల నౌబిసన్ తౌనాజమ్ రెండేళ్ల క్రితమే కంపెనీలో చేరాడు. 'ఇది సర్కస్ మాత్రమే కాదు, ఒక సంస్కృతిని పరిరక్షించడం లాంటిది. తరతరాలుగా దీన్నే జీవనోపాధిగా చేసుకుని ఎన్నో కుటుంబాలు మనుగడ సాగిస్తున్నాయి. అందుకే కంపెనీ అంటే నాకు చాలా గౌరవం' అంటున్నాడు.

'సర్కస్ అంటే ఓ కంపెనీ మాత్రమే కాదు.. ఇది ఒక ప్రపంచం. బార్బర్లు మొదలుకుని వంటవాళ్లు, మెకానిక్‌లు, దర్జీలు ఇలా ఎంతోమంది దీనిపై ఆధారపడి జీవిస్తుంటారు. ఎక్కడ ప్రదర్శన ఉంటే అక్కడికి మాతో పాటు వాళ్లు కూడా ప్రయాణిస్తారు. మణిపూర్, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్ ఇలా దేశవ్యాప్తంగా ఇక్కడ పనిచేసే కార్మికులు ఉన్నారు. సురేష్ మా నాన్న కాలం నుండి మాతో పనిచేస్తున్నారు. వీరందరినీ చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంటుంది' అంటున్నారు రఫిక్.


రఫిక్.



'మూడు దశాబ్దాల క్రితం మా పరిస్థితి వేరేలా ఉండేది. భారత్‌లో 90 రకాల సర్కస్‌లు ఉండేవి. అన్నీ లాభాల్లోనే ఉండేవి. ఎంతోమంది కళాకారులు దీనిపై ఆధారపడేవారు. ఏళ్లు గడుస్తున్న కొద్దీ మాపై ఆంక్షలు ఎక్కువయ్యాయి. జంతువుల ప్రదర్శనపై నిషేధం విధించారు. మా కార్మికులపై కఠిన ఆంక్షలు అమలుచేశారు. ఫలితంగా మేం చూస్తుండగానే మా భవిష్యత్తు పేక మేడలా కూలిపోయింది' అంటూ రఫిక్ ఆవేదన వ్యక్తం చేశారు.

"'జంతువులను హింస పెడుతున్నామని మాపై నిషేధాజ్ఞలు జారీ చేశారు. కానీ ప్రస్తుతం పెళ్లిళ్ల, శుభ కార్యాల్లో గుర్రాలను వాడుతున్నారు. సాంప్రదాయం పేరుతో పశువుల పరుగుపందేలు పెడుతున్నారు. కుక్కలు, ఒంటెలు పెంపుడు జంతువులుగా మారిపోయి చాలాకాలమైంది. మా జీవనోపాధి కోసం జంతువులకు, పక్షులకు ఎంతో శ్రమ పడి శిక్షణ ఇస్తాం. వాటిని హింసించకుండా, మచ్చిక చేసుకుంటేనే అది సాధ్యమౌతుంది. కానీ ఇతరుల్లాగా మమ్మల్ని పరిగణించడం లేదు? ఎందుకు?' అని ప్రశ్నిస్తున్నారు రఫిక్. 'ఈ రోజుల్లో చిన్న పిల్లలు సినిమాలు, నాటికల్లో నటిస్తున్నారు. ప్రతిభ చూపుతున్నారు. వారిని ప్రోత్సహిస్తున్న వారు మా పిల్లలపై ఎందుకు కక్ష కడుతున్నారు? బాలకార్మికులుగా తయారుచేస్తున్నామని మాపై ఆంక్షలు ఎందుకు పెడుతున్నారు? ఈ వ్యత్యాసం చూస్తుంటే మాకు చాలా ఆశ్చర్యమేస్తుంది!" అని రఫిక్ అంటున్నారు.



రష్యాలో ఇలా లేదు..

"రష్యాలో పిల్లలకు ప్రత్యేకంగా సర్కస్ శిక్షణ ఇచ్చే సంస్థలు ఉన్నాయి. అక్కడ శిక్షణ తీసుకున్న పిల్లలే జిమ్నాస్టిక్‌లో అంతర్జాతీయంగా ప్రతిభ చూపుతున్నారు. ఒలింపిక్స్ ఆడుతున్నారు. అక్కడ ఆ పిల్లలను బాల కార్మికులుగా పరిగణించడం లేదు. కళాకారులుగా గుర్తిస్తున్నారు. ఇక్కడ మాత్రం ఆ పరిస్థితి లేదు. గ్యారేజ్‌లో పనిచేసే పిల్లలకు, సర్కస్‌లో పనిచేసే పిల్లలకు చాలా తేడా ఉంది' అంటున్న రఫిక్ లాంటి కళాకారులు ఒకప్పుడు ఎంతో వెలుగు వెలిగి ఇప్పుడు వెలవెలబోతున్న బతుకులు బతుకుతున్నారు. వారిని చూసి జాలి పడక్కర్లేదు. డబ్బు సాయమూ చేయక్కర్లేదు. కళను నమ్ముకుని కళే ప్రాణంగా జీవిస్తున్న వారిని ప్రోత్సహిస్తే చాలు.." అని ముగించారు రఫిక్.



ఆగస్టు 15కు 'కల్కి' వాయిదా?

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఎడి' చిత్రం రూపొందిస్తున్న విషయం తెలిసిందే. మే 9న విడుదల చేస్తామని నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ చిత్రాన్ని వాయిదా వేసి ఆగస్టు 15న విడుదల చేయటానికి చిత్రనిర్మాతలు ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. అయితే అదేరోజు అల్లు అర్జున్ పాన్ ఇండియా మూవీ 'పుష్ప-2' విడుదల కానుంది. అదేరోజు బాలీవుడ్ నుంచి మరో చిత్రం 'సింగం ఎగైన్' కూడా విడుదల కానుంది. కన్నడలో శివరాజ్‌కుమార్ సినిమా 'భైరతి రంగల్' కూడా అదే రోజు విడుదల కానుంది. వాయిదా పడితే విడుదల తేదీపై 'కల్కి' బృందం అధికారికంగా ప్రకటించాల్సివుంది.



'యమధీర' ట్రైలర్ విడుదల

కన్నడ హీరో కోమల్ కుమార్ హీరోగా క్రికెటర్ విలన్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'యమధీర'. శ్రీమందిరం ప్రొడక్షన్స్‌లో వేదాల శ్రీనివాస్ నిర్మిస్తున్న తొలి చిత్రం. నాగబాబు, ఆలీ, సత్యప్రకాష్, మధుసూధన్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఫిలిం ఛాంబర్‌లో జరిగింది. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, ట్రెజరర్ రామ్ సత్యనారాయణ, నిర్మాత డిఎస్ రావు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ 'యమధీర సినిమా ఖచ్చితంగా ప్రేక్షకుల ఆదరాభిమానాలను అందుకుం టుందని అన్నారు.

నేడు 'కంగువ' టీజర్ విడుదల

తమిళ హీరో సూర్య నటిస్తున్న 'కంగువ' సినిమా టీజర్ విడుదల కార్యక్రమం మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు చెన్నైలో జరగనుంది. శివ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్, స్టూడియో గ్రీన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. హీరోయిన్‌గా దిశా పటానీ, జగపతిబాబు, బాబీడియోల్, యోగిబాబు, కోవై సరళ తదితరులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. 17వ శతాబ్దానికి చెందిన ఓ వీరుడు సమకాలీన పరిస్థితులకు కనెక్ట్ అయ్యే ఓ పాయింట్‌తో దర్శకుడు శివ 'కంగువా' చిత్రాన్ని తెరకెక్కించారు. రెండు భాగాలుగా ఈ సినిమా రానుంది. మొదటిభాగం ఈ ఏడాదే విడుదల కానుంది.



'దూత'-2కి రంగం సిద్ధం



నాగచైతన్య నటించిన 'దూత' వెబ్ సిరీస్ సీక్వెల్‌కి రంగం సిద్ధమైంది. విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్ మొదటి భాగం క్లైమాక్స్‌లోనే సీక్వెల్ గురించి ప్రకటించారు. అమెజాన్ ప్రైమ్ నిర్మించిన ఈ వెబ్‌సిరీస్ జర్నలిజం నేపథ్యంలో సాగుతుంది. సీజన్ 1లో చైతూ క్యారెక్టర్‌ని గ్రే షేడ్స్‌లో చూపించారు. ఆ పాత్ర సీజన్ 2లో పూర్తి పాజిటీవ్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'దూత 2'కి సంబంధించిన షూటింగ్ దాదాపుగా పూర్తయినట్టు సమాచారం.

హిందీ ప్రాజెక్టులో ఎంఎం కీరవాణి



బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ఇటీవలే తన కొత్త దర్శకత్వ వెంచర్, 'తన్వి ది గ్రేట్'ని ప్రకటించారు. తాజాగా ఈ చిత్రానికి పనిచేస్తున్న సంగీత దర్శకుడి గురించి తెలిపారు. 'ఎంఎం క్రీమ్' (హిందీలో ఎంఎం కీరవాణి స్క్రీన్ పేరు), తన చిత్రం కోసం పని చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ఓ వీడియోను అనుపమ్ ఖేర్ షేర్ చేశారు.

రాజమండ్రి పరిసరాల్లో '1920 భీమునిపట్నం'



కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న '1920 భీమునిపట్నం' చిత్రం నరసింహ నంది దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఎస్.ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఈ చిత్రం చిత్రీకరణ ప్రస్తుతం రాజమండ్రి పరిసరాల్లో జరుపుకుంటోంది. ఈ మధ్యనే రామోజీ ఫిలింసిటీలో షూటింగ్‌ను ప్రాంభించి, పది రోజులపాటు చిత్రీకరణ జరిపారు. ఈ సందర్భంగా నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడారు. 'రాజమండ్రిలో పది రోజుల పాటు షూటింగ్ జరుపుతాం. హీరో, హీరోయిన్లపై గోదావరి నేపథ్యంలో సన్నివేశాలను తీస్తున్నాం. ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. కథానుసారం సంగీతం, ఫోటోగ్రఫీ చిత్రానికి ప్రాణంగా నిలుస్తాయి. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతాన్ని అందిస్తుండటం మా చిత్రానికి హైలైట్. రాజమండ్రి తర్వాత విశాఖపట్నం, అరకు, ఊటీలలో కూడా చిత్రీకరణ జరుపుతాం' అని చెప్పారు.

విభేదాల్లేవ్..

రోహిత్ శర్మతో గొడవపై మీడియా సమావేశంలో ముంబయి నూతన సారథి హార్దిక్

ముంబయి: మా మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని ముంబయి ఇండియన్ నూతన సారథి హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హార్దిక్ ఈ వ్యాఖ్యలు చేశాడు. హెడ్‌కోచ్ మార్క్ బౌచర్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పాండ్యా మాట్లాడుతూ.. కెప్టెన్సీ మార్పుతో భిన్నంగా ఏమీ ఉండదు. రోహిత్ నాకు సాయం చేసేందుకు నిత్యం నాకు మద్దతుగా ఉంటాడు. నాకు అవసరమైనప్పుడల్లా నా భుజం తడతాడు. నేను నా కెరీర్‌ను అతడి హయాంలోనే అరంగేట్రం చేయడమే గాక రాబోయే టి20 వరల్డ్ కప్‌లో కూడా అతడి సారథ్యంలోనే ఆడాల్సి ఉంటుంది..' అని చెప్పాడు. కెప్టెన్సీ మార్పుపై రోహిత్ అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై హార్దిక్ మాట్లాడుతూ... 'కెప్టెన్‌ను మార్చిన తర్వాత కొంతమంది అభిమానులు అసహనంతో ఉన్నారన్న విషయం నా దృష్టికీ వచ్చింది. నేను వారి భావోద్వేగాల్ని గౌరవిస్తాను. కానీ నేను నియంత్రించగలిగేది మాత్రమే నియంత్రిస్తా. నా



చేతుల్లో లేనిదానిని నేను ఏమీ చేయలేను. నేను పూర్తిగా ఆటమీదే దృష్టి సారిస్తా..' అని తెలిపాడు. ఇంతవరకూ రోహిత్ శర్మతో మాట్లాడలేదని, గత కొంతకాలంగా రోహిత్ ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో నిమగ్నమై ఉన్నాడని, అందుకే అతడితో మాట్లాడే వీలు దొరకలేదని అన్నాడు. అలాగే ఇటీవల కాలంలో మేమిద్దరం ఎదురెదురుగా ఉండి మాట్లాడుకునే అవకాశం కూడా రాలేదని, త్వరలోనే అతడు ముంబయి క్యాంప్‌లో జాయిన్ అవుతాడు. అప్పుడు రోహిత్‌తో మాట్లాడతా..' అని అన్నాడు. తాను కెప్టెన్ అయినప్పటికీ రోహిత్ తనకు ఎప్పుడూ అండగా ఉంటాడని, రాబోయే టి20 ప్రపంచకప్‌లో అతడి సారథ్యంలోనే తాను భారత జట్టుకు ఆడాల్సి ఉందని పాండ్యా చెప్పాడు. కాగా ఐపిఎల్ 17వ ఎడిషన్‌కు ముందు ముంబయి ఇండియన్స్ ఫ్రాంఛైజీ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గుజరాత్ టైటాన్స్ నుంచి భారీ మొత్తానికి ట్రేడ్ చేసుకున్న హార్దిక్ పాండ్యాకు పగ్గాలు అప్పగించి.. ఐదుసార్లు జట్టును చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మపై వేటు వేసింది.

కెఎల్ రాహుల్ ఫిట్

లక్నో సూపర్ జెయింట్స్‌కు ఊరట లభించింది. ఆ జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించినట్లు బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో రాహుల్ ఈ ఐపిఎల్ సీజన్‌లో ఆడేందుకు మార్గం సుగుమమైంది. కానీ, టోర్నీ ప్రారంభదశలో వికెట్‌కీపింగ్‌కు దూరంగా ఉండి స్పెషలిస్ట్ బ్యాటర్‌గా బరిలోకి దిగాలని బిసిసిఐ వైద్యబృందం సూచించింది. రాహుల్ రెండ్రోజుల్లో లక్నో సూపర్ జెయింట్స్‌తో కలవనున్నాడు. మార్చి 24న రాజస్థాన్ రాయల్స్‌తో లక్నో తొలి మ్యాచ్ ఆడనుంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ మధ్యలో రాహుల్ గాయపడిన విషయం తెలిసిందే. లండన్ వెళ్లి ప్రత్యేక వైద్యబృందంతో చికిత్స చేయించుకుని భారత్‌కు తిరిగొచ్చాడు. ఫిట్‌నెస్ సాధించేందుకు నేరుగా జాతీయ క్రికెట్ అకాడమీకి వెళ్లాడు.

మొరాయించిన ఆన్‌లైన్ పోర్టల్...

ఐపిఎల్ 17వ సీజన్ తొలి ఆరంభమ్యాచ్ టికెట్లకోసం అభిమానులు పోటెత్తారు. చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరుల మధ్య జరిగే ఆరంభ మ్యాచ్ టికెట్లను బిసిసిఐ సోమవారం ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టింది. ఉదయం 9:30 గంటలకు పేటిఎమ్ ఇన్‌సైడర్‌లో టికెట్ల అమ్మకాలు ప్రారంభం కాగా.. సర్వర్ మొరాయించి టికెట్ల అమ్మకాలు నిలిచిపోయాయి. ఊహించని పరిణామంతో షాక్ తిన్న సీఎస్కే-ఆర్సీబీ ఫ్యాన్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అభిమానులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు తెలియజేస్తూ పేటిఎమ్ ఇన్‌సైడర్ ప్రకటన విడుదల చేసింది. టికెట్ల సేల్ గురించి త్వరలోనే అప్‌డేట్ ఇస్తామని పేర్కొంది. అలాగే టికెట్ పొందినవారికి ప్రింట్ అవుట్ అవసరం లేదని, ఫోన్‌లో ఈ-టికెట్లను చూపించినా సరిపోతుందని చెపాక్ స్టేడియం నిర్వాహకులు తెలిపారు. పదిహేడో సీజన్ తొలి మ్యాచ్ మార్చి 22న చిదంబరం స్టేడియంలో జరగనుంది.

ఆస్ట్రేలియా పర్యటనకు 27మందితో హాకీ జట్టు



భువనేశ్వర్: ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే భారత పురుషుల హాకీ జట్టుకు డ్రగ్ ఫ్లికర్ హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యం వహించనున్నాడు. 27మందితో కూడిన భారతజట్టును హాకీ ఇండియా(హెచ్ఐ) సోమవారం ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా భారత హాకీ జట్టు ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచుల్లో తలపడనుంది. ఏప్రిల్ 6న పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌తో ఈ పర్యటన ప్రారంభం కానుండగా.. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు జరిగే చివరి ద్వైపాక్షిక సిరీస్ ఇదే. కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్, వైస్ కెప్టెన్‌గా హార్దిక్ సింగ్ వ్యవహరించనున్నారు. కోచ్ గ్రిగ్ ఫుల్టన్ ఈ పర్యటనలో ఆడే జట్టులోంచి 16మంది ఆటగాళ్లను పారిస్ ఒలింపిక్స్‌కు ఎంపిక చేయనున్నాడు.

జట్టు: గోల్‌కీపర్లు: కృషన్ బహదూర్ పాఠక్, శ్రీజేష్, సూరజ్ **డిఫెండర్లు:** హర్మన్‌ప్రీత్ సింగ్(కెప్టెన్), జమన్‌ప్రీత్, అమిత్, జుగ్‌రాజ్, సంజయ్, సుమిత్, అమీర్ **మిడ్‌ఫీల్డర్లు:** మన్‌ప్రీత్, హార్దిక్(వైస్ కెప్టెన్), వివేక్, షంషేర్, నీలకంఠ, రాజ్‌కుమార్, విష్ణుకాంత్ **ఫార్వర్డ్స్:** ఆకాశ్‌దీప్, మన్‌దీప్, లలిత్, అభిషేక్, దిల్‌ప్రీత్, సుఖ్‌జీత్, గుర్జంత్, మహ్మద్, బాబీ, అరల్‌జీత్.



బంగ్లాదే వన్డే సిరీస్
చివరి వన్డేలో శ్రీలంకపై నాలుగు వికెట్ల తేడాతో గెలుపు

చిట్టగాంగ్: శ్రీలంకతో జరిగిన మూడో, చివరి వన్డేలో బంగ్లాదేశ్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో నెగ్గి సిరీస్‌ను 2-1తో చేజిక్కించుకుంది. జహర్ అహ్మద్ చౌదరి స్టేడియంలో సోమవారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక జట్టు 50 ఓవర్లలో 235పరుగులకు ఆలౌటైంది. లియనగే(101) సెంచరీకి తోడు అసలంక(37), సమరవిక్రమ(29) టాప్ స్కోరర్స్. బంగ్లాదేశ్ బౌలర్లు తస్కిన్ అహ్మద్‌కు మూడు, ముస్తాఫిజుర్, మెహిదీ హసన్‌లకు రెండేసి వికెట్లు, సౌమ్య సర్కార్, రిషాద్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని బంగ్లాదేశ్ జట్టు 40.2ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 237పరుగులు చేసి గెలిచింది. తంజద్ హసన్(84) అర్ధసెంచరీకి తోడు ముష్ఫికర్ రహీమ్(37), రిషాద్(48) మరో వికెట్ పడకుండా మ్యాచ్ ముగించారు. శ్రీలంక బౌలర్లు లాహిరు కుమారకు నాలుగు, హసరంగకు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రిషాద్ హొస్సైన్‌కు, సిరీస్ నజ్ముల్ హొస్సైన్‌కు దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68